

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 20 అక్టోబర్ 2024 12 పేజీలు



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**సూర్య రుద్రంగి**

రైతు సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం రుద్రంగి మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికా రులు, నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి (మిగతా 2లో)

## ప్రతి బాలిక మరొకరికి స్ఫూర్తిదాయకం కావాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రతి బాలిక మరొక బాలికకు స్ఫూర్తిదాయకం కావాలని, ఆ దిశగా నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11న నిర్వహించవలసిన అంతర్జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు దసరా సెలవుల కారణంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు అంతరిక్షంలోకి వెళుతున్నారని గర్వంగా చెప్పుకుంటున్నా ఈ రోజుల్లో భ్రూణ హత్యలు జరగడం బాధాకరమన్నారు. ప్రతి రంగంలో మహిళలు ఉన్నప్పటికీ వారి పట్ల చిన్నచూపు ఇంకా తగ్గలేదన్నారు. యుక్త వయసు రాగానే బాలికకు సమాజం పట్ల భయాన్ని నూరిపోస్తున్నామని తెలిపారు. జీవితంలో బాలిక ధైర్యంగా ముందుకు సాగాలని, చదవడం (మిగతా 2లో)

## గడువు తేదీలోగా సీఎంఆర్ పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నీ ప్రభుత్వ గిడ్డంగులలో కి చేర్చాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కావలసిన అన్ని రకాల వసతులను ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో ఖరీఫ్ 2024-25 సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు, ఖరీఫ్, రబీ 2023-24 సీజన్ కి సంబంధించి కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సిఎంఆర్) డెలివరి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు రెండు రోజుల్లో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాలలో కావలిసిన అన్నీ వసతులు ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని అధికారులని ఆదేశించారు. జిల్లాలో ప్రత్యేకంగా సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కొరకు ఏర్పాటు చేసిన 63 కొనుగోలు కేంద్రాలకి ప్రత్యేకంగా వ్యవసాయ విస్తరణ అధికారులని ట్యాగింగ్ (మిగతా 2లో)

## నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు

### - కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని నిరుద్యోగ యువత యువకులకు నైపుణ్య శిక్షణతో గ్యారంటీ ఉపాధి అందించే దిశగా ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ తో కలిసి పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకు ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏ.టి.సి కేంద్రాలకు టీ వర్క్స్ అందించే సహకారం, ఏ.టి.సి కోర్సుల ద్వారా మార్కెట్ లో యువతకు అందే ఉపాధి అవకాశాల వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ అందించారు. పెద్దపల్లి ఐటిఐ పరిశీలనలో ఏ.టి.సి కేంద్రాలలో ఎన్ని సీట్లు ఇప్పటివరకు భర్తీ అయ్యాయో వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం మొదటి దశలోనే 2 ఏ.టి.సి కేంద్రాలను మంజూరు చేసిందని, ఇందులో గల 6 కోర్సులకు పదవ తరగతి ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 30 లోగా అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ.టి.సి కోర్సుల ద్వారా యువతకు అందే నైపుణ్యంతో మార్కెట్లో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఏ.టి.సి కేంద్రాలలో వివిధ కోర్సులకు సంబంధించి వచ్చిన సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. (మిగతా 2లో)



## కొత్తపల్లి నుండి హుస్నాబాద్ 4 లైన్ల రోడ్ల విస్తరణకు 77.20 కోట్లు మంజూరు

### - రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రస్తుతం రెండు లైన్స్ ఉన్న కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు రాజీవ్ రహదారి 4 లైన్ల విస్తరణ కోసం ఫేజ్ 2 లో భాగంగా 77.20 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వెళ్ళే ప్రయాణికుల సమస్యలు తీర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి ,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపినారు. కరీంనగర్ నుండి హుస్నాబాద్ వైపు వచ్చే సమస్యలు పరిష్కారం అవుతుండడంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకై కరీంనగర్ టిఎన్జీవోల సంఘం ఉద్యమానికి సిద్ధం

## - జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘం లక్ష్మణరావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకై కరీంనగర్ టిఎన్జీవోల సంఘం ఉద్యమానికి సిద్ధమని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘం లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు.టి ఎన్జీవో భవన్‌లో రాష్ట్ర జేఏసీలో భాగస్వామ్య మైనటువంటి ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర జేఏసీలో భాగస్వామ్యులైన టువంటి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ మీటింగ్ భవిష్యత్ కార్యాచరణ జేఏసీ ఏర్పాటు పై సుదీర్ఘ చర్చగలరు కావున జేఏసీ బాగస్వామ్య పక్షాలం దరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేయుచున్నాము. తెలంగాణ ఉద్యోగుల న్యాయపరమైన డిమాం డ్లను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి సంఘం లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉద్యోగులన్యాయపరమైనడిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 21 తేదీ రాష్ట్ర ప్రభుత్వానికి డెడ్లైన్ చివరి తేది విధించడాన్ని కరీంనగర్ జిల్లా జేఏసీ పక్షాన స్వాగతిస్తున్నాం అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన కరువు బత్యం డి ఏ ( డియర్ నేస్ అలవెన్స్ )ఆరు నెలలకు ఒకసారి పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాల్సిన అవసరం ఉంది.ఐదు డిఏలు పెండింగ్ లోనే ఉన్నాయి ఐదు సంవత్సరాలకు ఒకసారి పిఆర్సి, పే రివిజన్ కమిటీ సంవత్సర కాలం దాటింది పి.ఆర్.సి మాట కూడా మాట్లాడటం లేదు ,గత పిఆర్సి లోనే ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగుల కాంట్రిబ్యూశన్ కూడిన ఎంప్లాయ్ హెల్త్ స్కీము ఏర్పాటు చేయాలని గత పిఆర్సి కమిటీ సూచించింది ఐదు సంవత్సరాలు గడిచిన మళ్లీ పిఆర్సి కమిటీ వేసి సంవత్సరకా లం గడిచినా ఎంప్లాయిస్ హెల్త్ స్కీము హుసే లేకుండా పోయింది అని అన్నారు. టీఎన్జీవో రాష్ట్ర నాయకులు నాగుల నరసింహస్వామి రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఒంటెల రవీందర్ రెడ్డి,టీజీవో నాయకులు మడి పల్లి కాళీ చరణ్ గౌడ్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సర్దార్ హరిమిందర్ సింగ్, సుమంత్ రావు, రూరల్ అధ్యక్ష కార్యదర్శులు రాజేష్ భరద్వాజ్, నేరెళ్ల కిషన్, తాలూకా అధ్యక్ష కార్యదర్శులు పోల్ కిషన్, నాగరాజు, కామ సతీష్,సందీప్, ప్రభాకర్, నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్,డ్రైవర్స్ సంఘ అధ్యక్ష కార్యదర్శులు వెంకన్న, శ్రీనివాస్ పత్రిక ప్రకటన విడుదల చేసినారు.

# పట్టభద్రుల ఉజ్వల భవిష్యత్తుపై తోడ్పాటునందిస్తా

## - ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పట్టభద్రులకు అన్ని రంగాలలో ప్రాధాన్యం వచ్చే విధంగా ప్రణాళికలను రూపొందించి అమలు చేయడానికి కృషి చేయడంతో పాటు వారికి ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ఉంటానని ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్లో పలు పాఠశాలలను, కళాశాలలను సందర్శించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి పలు ఆత్మీయ సమ్మేళనాలలో పాల్గొని మాట్లాడి రానున్నటు వంటి పట్టభద్రుల శాసనసభ శాసనమండలి ఎన్నికలలో ప్రతి ఒక్క అర్హత కలిగిన పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొని సామాజిక వాతావరణాన్ని నెలకొల్పి అభివృద్ధికి అండగా నిలవాలని, ఉత్తమంగా వ్యవహరించి సమాజానికి తోడ్పాటు అందించే విధంగా ఎదగాలని కోరారు. ప్రస్తుత సమాజంలో పట్టభద్రులకు ఉద్యోగాల కల్పన విషయంలో ఆలస్యం జరిగిన వారికి అన్ని రకాలుగా చేయూతనిస్తానని వారికి ఉద్యోగాలను కల్పిస్తామని చెప్పారు.ప్రవేట్ యాజమాన్యాలతో మాట్లాడి పనిచేసే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను జారీ చేయడానికి కృషి చేస్తానని చెప్పారు.విద్యారంగంలో నూతన ఉరవడిని తీసుకొచ్చే అవసరం ఎంతగానో ఉందని చెప్పారు. విద్యను వ్యాపారం చేయకుండా సమాజ అభివృద్ధికై వ్యాప్తి చేయాలని కోరారు. వచ్చే జూన్ మాసంలో ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ మరియు మెదక్ నియోజకవర్గాలలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అల్ఫోర్స్ విద్యాసం స్థల వారి తరపున ఉచిత కోచింగ్ శిక్షణ కేంద్రాలను ప్రారంభిస్తానని చెప్పారు.అదేవిధంగా పోటీ పరీక్షల ఆశావాహుల సౌకర్యార్థమై ఈ దీపావళి పర్వదినాన ప్రత్యేక ఆప్ ను ప్రవేశ పెట్టడం జరుగుతుందని ఆశావాహులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడమే కాకుండా ఉద్యోగ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని వారు సూచించారు.ఉత్తర తెలంగాణను అన్ని రంగాలను అగ్రగామిగా నిలిపి హైదరాబా ద్కు దీటుగా అభివృద్ధి పరిచి ఆర్థిక వనరులను పెంపొందించడంలో కీలకంగా ఉంటానని చెప్పారు.ఈ కార్యక్రమాలలో పలు విద్యాసంస్థల యజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ చైతన్యడిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య డిఫెన్స్ అలాగే స్పోర్ట్స్ అకాడమీకి చెందిన తేజస్విని, అనుపమ, శశిధర్, సాత్విక్ విద్యార్థిని విద్యార్థులు ఎస్.జి.ఎఫ్ ఆర్చరీ గేమ్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు శ్రీ చైతన్య డిఫెన్స్ అలాగే స్పోర్ట్స్ అకాడమీ ప్రిన్సిపల్ శ్యామ్ సుందర్ రెడ్డి తెలిపారు.ఎంపికైన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి,డైరెక్టర్ నరేందర్ రెడ్డి, జూని యర్ కళాశాలల డీన్ జగన్మోహన్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భం గా ప్రిన్సిపల్ శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో జాతీయ అలాగే అంతర్జాతీయ స్థాయిలో విజయాలు పొందాలని ఆకాం క్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అకాడమీ పి.డి మహిపాల్ రెడ్డి కోచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

## యాత్ర కు స్వాగతం పలికిన బి .ఆర్ .ఎస్ నాయకులు

**సూర్య కొత్తపల్లి**



మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ను ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరుతూ కరీం నగర్ నుండి కొండగట్టు వరకు విద్యార్థి జె ఏ సీ ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర చేపట్టారు. కరీంనగర్ నుండి కొత్తపల్లి పట్టణంకు చేరుకోగానే కొత్తపల్లి చైర్మన్ రుద్ర రాజు, నాయకులు మాజీ ఉప సర్పంచ్ అనుమల్ల చంద్రమౌళి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం బి ఆర్ ఎస్ నేతలు పాల్గొన్నారు.

## న్యాయదేవత చేతిలో కత్తికి బదులు రాజ్యాంగాన్ని పెట్టడం అభినందనీయం

**సూర్య కరీంనగర్ టౌన్**



అనాదిగా న్యాయదేవత కళ్ళకు కట్టిన గంతలు తొలగించ డంతో పాటు, చేతిలో కత్తికి బదులు రాజ్యాంగాన్ని పెట్ట డం అభినందనీయమని ప్రముఖ న్యాయవాది, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, సైకాలజిస్ట్, సోషల్ వర్కర్, దయాల ఓం ప్రసాద్ అన్నారు. న్యాయదేవత కళ్ళకు గంతలు తొలగించి న్యాయ వ్యవస్థలో ఒక కొత్త ఒర వడిని సృష్టించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్ర చూడ్‌కి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమేనని, భారత రాజ్యాంగం పట్ల ప్రజల్లో మరింత గౌరవాన్ని పెంపొ ందించి, ఒక గొప్ప సందేశాన్ని ఇచ్చిన సిజెఐ జస్టిస్ నిర్ణయం పట్ల ప్రతి ఒక్కరూ హర్షిస్తారని, ఇది శుభపరిణామం అని ఓం ప్రసాద్ అన్నారు.

## మాజీ ఎంపీపీకి భగవత్ గీత పుస్తకం అందజేత

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణ వాస్తవ్యులు, రాజకీయ ధీరుడు, ప్రజల బంధువు,రాజకీయ నాయకులను తయారు చేసే ఆయుధం లాంటి వీరుడు కరీంనగర్ మాజీ ఎంపీపీ, కొత్తపల్లి పురపాలక సంఘం 1st వార్డు కౌన్సిలర్, కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు, తెలంగాణ పద్మశాలి రాష్ట్ర రాజకీయ విభాగం అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ వాసాల రమేష్ నేడు అమెరికా పర్యటన వెళ్తున్న సందర్భంగా రైతు ఉద్యమకారుడు చిటుకూరి శ్రీనివాస్ భగవద్గీత ఇచ్చి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్య క్రమంలో స్వర్గం నర్సయ్య, వేముల చంద్రశేఖర్, చింతల సత్యనారా యణ రెడ్డి, గున్నాల రమేష్, పెంటి శేఖర్, పెంటి శ్రీకాంత్ మరియు రుద్ర పరం పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలన

### - అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ)

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలంలోని చిగురు మామిడి,బొమ్మనపల్లి గ్రామాలలో శనివారం రోజున అదనపు కలెక్టర్ (రెవిన్యూ) K.లక్ష్మి కిరణ్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) K.లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకు వచ్చి MSP కనీస మద్దతు ధర రూపాయలు 2320/- క్వింటాలుకు పొందాలని కోరారు. ఈ వానకాలం వడ్ల సన్నాలకు రూపాయలు 500/- బోనస్ ధర ప్రభుత్వం కల్పించింది అని తెలిపారు.రైతులు కొనుగోలు కేంద్రలకు నాణ్యత ప్రమాణాల ప్రకారం వరిధాన్యం తీసుకురావాలన్నారు. ప్యాడి క్లీనర్‌తో శుద్ధి చేసిన ధాన్యం మాత్రమే కొనాలని కమిటీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో ఖాజా మొయినుద్దీన్, డిప్యూటీ తహసిల్దార్ పౌరసరఫరాలు ఖాజా, ఫుడ్ ఇన్స్పెక్టర్ అన్వర్, రెవిన్యూ పరిశీలకులు అరుణ్ కుమార్, ఏపియం మట్టెల సంపత్, సీసీలు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు వివో సభ్యులు మంజుల, రజిత, సుజాత, కనకవ్వ, జ్యోతి మరియు రైతులు పాల్గొన్నారు.

## బెస్ట్ షార్ట్ ఫిలిం డైరెక్టర్ అవార్డు గ్రహీత ముగిలోజు రాముకు సన్మానం

**సూర్య కరీంనగర్ టౌన్**



ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నే షనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఒడిశాలో బెస్ట్ డైరెక్టర్ అవార్డ్ అందుకున్న కరీంనగర్ జిల్లాకు చెందిన షార్ట్ ఫిలిం డైరెక్టర్ ముగిలోజు రామును శనివారం రోజున సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ రంగు భాస్కరాచారి అభినందించి ఘనంగా సన్మానించారు. రాము విరాట్ క్రియేషన్స్ స్థాపించి 1500 లఘు చిత్రాలను దర్శకత్వం వహించినందుకు, అందులో ముఖ్యంగా గంజాయి డౌన్ డౌన్ అనే లఘు చిత్రంలో రాము దర్శకత్వ ప్రతిభకు ఇంటర్నేషనల్ అవార్డు లభించింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియ్యా పురం లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

## పీ.ఎ.సీ.ఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా లక్ష్మారెడ్డి

**సూర్య - మానకొండూర్ :**

పీ.ఎ.సీ.ఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మానకొ ండూర్ సొసైటీ సీఈవో పాకాల లక్ష్మారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ జిల్లాలో పీఏసీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లాస్థాయి సమా వేశం నిర్వహించి నూతన పాలకవర్గం ఎన్నుకున్నట్లు తెలిపారు.నా నియా మకానికి సహకరించిన ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులకు పాకాల లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## జోరుగా సాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని పలు గ్రామాల్లో శనివారం ఎమ్మెల్సీ ప్రచారం నిర్వహించారు. కరీంనగర్,ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచా రం జోరుగా సాగుతోంది. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెం పల్లి, పర్లపల్లి గ్రామాల్లో అలాగే మనకొండూరు మండలం దేవంపల్లి గ్రామంలో గురుకుల పాఠశాల లో ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవిందర్ సింగ్ ప్రచారం నిర్వహించారు. తమ అభ్యర్థిత్వాన్ని బలపరచాలంటూ విద్యావంతు లను కోరారు. తాను మేయర్ గా కరీంనగర్ ను ఎంతో అభివృద్ధి చేసానని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడేందు కు ముందు వరుసలో ఉంటా అన్నారు. ఆయన వెంట పొన్నం అనిల్ గౌడ్, కెంసారం తిరుపతి,ముప్పిడి సంపత్ రెడ్డి,చిందం చంద్రమౌళి, సుద్దా ల రాజేష్, నార్ల అశోక్,దరిపెల్లి వెను కుమార్,తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు ఉచిత బస్ పాసుల పంపిణీ

**సూర్య హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కనుకులగిద్దె గ్రామంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో శనివారం దివ్యాంగులకి ఉచిత బస్ పాస్ పంపిణీ చేసినట్లు హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఆర్టీసీ ఉచిత బస్ పాస్ లు వినియోగించుకోవాలని, ఆర్టీసి బస్సులో ప్రయాణం సురక్షితం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కారోబార్ ఎం. సురేందర్, ఆర్టీసీ సిబ్బంది జిఎస్ రెడ్డి, ఇల్లయ్య, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

ఆదివారం 20 అక్టోబర్ 2024




## హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత హిందువులందరిదీ

### - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య, రాయికల్**



హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత హిందువులందరి పైన ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం సింగరావుపేట గ్రామ ఆంజనేయ స్వామి ఆలయంలో, రాయికల్ పట్టణ నాగారం ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర, కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయం ఆవరణలో ఒక్కో ఆలయానికి టీటీడీ ద్వారా మంజూరైన 10 లక్షల నిధులతో భజన మందిరం నిర్మాణానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రాయికల్ హనుమాన్ ఆలయ అభివృద్ధి కి 59 లక్షలు మంజూరు చేయటం జరిగిందని,టిటిడి నిధులు 10 లక్షలతో ఒక్కో ఆలయం వద్ద భజన మందిరం నిర్మాణానికి భూమి పూజ చేయటం జరిగిందన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత హిందువుల అందరిదీ అని,ఇతర మతాల ధర్మాన్ని గౌరవిస్తూ,మన మతాన్ని ప్రతి ఒక్కరూ ప్రేమించాలని ఆయన అన్నారు. ఆలయంలో భజన,ధ్యానం చేయటంతో మానసిక ప్రశాంతత పొందుతాం అని ఆయన అన్నారు. రాయికల్ పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందనీ,జగిత్యాల కు ధీటుగా రాయికల్ అభివృద్ధి చేశామన్నారు. అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా సహకారం అందించాలనీ,అప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. అతి త్వరగా భజన మందిరం నిర్మాణం పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి,ఎంపీవో సుష్మ, ఈవో విక్రమ్,మున్సిపల్ ఛైర్మన్ మోర హనుమండ్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు,ప్యాక్స్ ఛైర్మన్‌లు రాజలింగం యాదవ్,ఏనుగు మల్లారెడ్డి,నాయకులు రవీందర్ రావు,కొల శ్రీనివాస్,పడిగేలా రవీందర్ రెడ్డి, ముఖీద్,మరిపల్లి శ్రీనివాస్ గౌడ్,జోగినిపెల్లి తిరుపతి గౌడ్, ఆకుల మల్లేశం,రాంచంద్రరావు, రాజేశం,శ్రీనివాస్,ప్రవీణ్,నరేష్,ఇంతియాజ్, మహేందర్ బాబు,ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిదులు,ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరికి అపార్ నెంబర్

**సూర్య, ఇబ్రహీంపట్నం**



మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కోమటి కొండాపూర్‌లో జరిగిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థులు అపార్ నెంబర్ పొందడం కొరకు తల్లిదండ్రుల యొక్క సమ్మతి తీసుకోవడం కోసం అంగీకార పత్రాలు పంపిణీ చేయడం జరిగింది అని ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, అపార్ ఐడి అనేది 2020 జాతీయ విద్యా విధానం ప్రకారం భారత దేశంలోని విద్యార్థులందరి కోసం రూపొందించిన జీవితకాల ప్రత్యేక 12అంకెల గుర్తింపు వ్యవస్థ ఇది. దీని ద్వారా విద్యార్థుల అకాడమిక్ పురోగతిని ట్రాక్ చెయ్యడం, వారి అభ్యసన ప్రయాణంలో వారి విద్యను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడటం, విద్యార్థులు తమ అకడమిక్ రికార్డులను ఎక్కడి నుండైనా, ఎప్పుడైనా యాక్సెస్ చేసుకోవచ్చు అని తెలిపారు. విద్యార్థులు మైనర్స్ కావడం చేత తల్లిదండ్రుల సమ్మతి కొరకు "సమ్మతి పత్రాలు" అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధారాణి, నర్మద, రాణి, జ్యోష్నలు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని

**సూర్య-కథలాపూర్**



మండలంలోని తక్కల్లపల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్న దమ్మ సింధు జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు శనివారం పిడి రాజేష్ తెలిపారు. జిల్లా కేంద్రంలో జరిగిన 68వ అథ్లెటిక్ జిల్లా స్థాయి పోటీల్లో 100 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానంలో గెలుపొందిందని తెలిపారు. ఈ సందర్భంగా సింధును పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు.

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

### - జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

**సూర్య, జగిత్యాల టౌన్**



వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని విస్మరిస్తే శిక్షార్హులేనని, జైలు శిక్ష, జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల ఆర్డీవో,వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ),సెక్షన్ 4(1),సెక్షన్ 24 కింద నమోదు అయిన కేసుల్లో కొడుకులు,కోడళ్ళను,కూతుర్లను ఆర్డీవో ముందు విచారణకు హాజరయ్యారు. విచారణల్లో కోడీమ్యాల మండలం తిప్పాయపల్లె గ్రామానికి చెందిన జెట్టి పెద్ద నర్సయ్య గొల్లపల్లి మండలం ధర్మూర్ గ్రామానికి చెందిన దుంపటి రామవ్వల ఫిర్యాదులపై ఆర్డీవో విచారణలు జరిపారు. తమ కుమారులనుంచి పోషణ,వైద్య ఖర్చులు,ఆస్తులు తిరిగి ఇప్పించాలనే కేసుల్లో ఆవృద్ధుల తరపున సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వాదనలు ఆర్డీవోకు వినిపించారు. కొడుకులు, కోడళ్ళకు ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు. అనంతరం ఆర్డీవో 77, కొడుకుల, కోడళ్ల, కూతుర్ల,మనుమల వాంగ్మూలంలను విని సాక్ష్యాధారాలను పరిశీలించారు. అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి, నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్షతో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకులను, కోడళ్లను,కూతుర్లను హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు,సంరక్షణకు ఆర్డీవో ఆదేశించారు. ఈ విచారణలో కౌన్సెలింగ్ ప్రతినిధులు గౌరిశెట్టివిశ్వనాథం, వెల్మల ప్రకాష్ రావు, సీనియర్ సహాయకులు పద్మజ, ఎఫ్.ఆర్.ఓ. కొండయ్య తదితరులున్నారు.

## జర్నలిస్టు సుదర్శన్‌పై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**సూర్య-కోరుట్ల**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందుల మండలంలో జర్నలిస్టు నిట్ట సుదర్శన్ పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ శనివారం పట్ట ణంలోని అంబేద్కర్ చౌరస్తా జాతీయ రహదారిపై కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ సీనియర్ పాత్రికేయులు గంగుల రాంగోపాల్, షికారి రామకృష్ణ తో కలిసి మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఇలాంటి ఘటనలు మళ్లీ రాష్ట్రంలో ఎక్కడ కూడా పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గడిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తరపున విస్తృత ప్రచారం నిర్వహించిన సుదర్శన్ గతంలోనూ ఇల్లెందుకు చెందిన కొందరు రౌడీషీటర్లు రాజకీయ నేతలతో తనకు ప్రాణహాని ఉందంటూ పలుమార్లు పోలీసులకు కూడా ఫిర్యాదు చేశాడని, జర్నలిస్టు సుదర్శన్‌ను రాత్రి సమయంలో కాపు కాసి మారణ యుధాలతో దాడికి దిగారని ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నదని అన్నారు. జర్నలిస్టులు కూడా ఐక్యతగా ఉంటే ఇలాంటి పరిస్థితులు ఉండవని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## డీఆర్‌సిసి సెంటర్ కేటాయింపు రద్దు చేయాలి

### - మహిళా సమాఖ్య ప్రతినిధుల డిమాండ్

**సూర్య, మెట్‌పల్లి**



డిఆర్‌సిసి(డ్రైవేస్ట్ రిసోర్స్ కలెక్షన్) సెంటర్ కేటాయింపును రద్దు చేయాలని మహిళా సమాఖ్య సంఘాల నాయకురాల్లు అరిసేల మాధవి, మద్దెల లావణ్య, బబ్బూరి లక్ష్మీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 2021 వ సంవత్సరంలో మహిళా సమాఖ్య సంఘాల అభివృద్ధి కోసం మున్సిపల్ కార్మికులు సేకరించిన వ్యర్థాలు (పొడి చెత్త) వేరు చేసి దగ్గరలోని ఇండస్ట్రీలకు అమ్ముకొని ఉపాధి పొందేందుకు నాలుగు వార్డులకు చెందిన మహిళా సంఘాల ప్రతినిధులు అరిసేల మాధవి,మద్దెల లావణ్య,బబ్బూరి లక్ష్మీ, ఖందేస్ విజయ లకు నలుగురు భాగస్వామ్యంతో. డిఆర్‌సిసి సెంటర్ కేటాయించి పది సంవత్సరాల వరకు అగ్రిమెంట్ చేయడం జరిగిందని. కొన్ని అనివార్య కారణాలతో సెంటర్‌ను నిర్వహించలేక వైదొలిగామని. అప్పటినుండి డీఆర్ సి సి సెంటర్ మున్సిపల్ ఆధ్వర్యంలో నడుస్తుందని. 2024 సంవత్సరం జులై నెల 30వ తేదీన మహిళా సంఘాల నుండి దరఖాస్తులు కోరడంతో పట్టణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పలువురు దరఖాస్తులు చేసుకున్నారని. కానీ మున్సిపల్ కమిషనర్ మోహన్ ఎటువంటి డ్రా నిర్వహించకుండా ఏకపక్షంగా వ్యవహరించి ఖందేస్ విజయ అనే వ్యక్తికి డిఆర్‌సిసి సెంటర్ ను కేటాయించడాని ఇలా ఏకపక్షంగా కేటాయించి న డిఆర్‌సిసి సెంటర్ ను రద్దుచేసి మహిళా సమాఖ్య సంఘ సభ్యులకు న్యాయం చేయాలని. వినతి పత్రంలో కోరినట్లు వారు తెలిపారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**సూర్య, వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లోని జగదేవుపేట గ్రామంలో శనివారం మండల పశువైద్యాధికారిణి పి సుప్రియ ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో 220 పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి సుప్రియ పాడి రైతులకు పశువుల గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కూనమల్ల లక్ష్మి, ఏ ఎంసి డైరెక్టర్ హరీష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నల్ల తిరుపతి, భూమేష్, ఎల్లయ్య, కొమురయ్య నర్సయ్య, వైద్య సిబ్బంది నాగరాజ్, కుమార్, నారాయ, చంద్రయ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ నగర్ మాజీ సర్పంచ్ మృతి

**సూర్య, జగిత్యాల అర్బన్**



జగిత్యాల మండలం తారకరామా నగర్ అర్బన్ కాలనీ మాజీ సర్పంచ్ కొండ శ్రీనివాస్ (50) కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ శనివారం మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్ ను హైదరాబాదు కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. శ్రీనివాస్ సర్పంచ్ పదవి కాలం అనంతరం ఆయన భార్య శారద రెండు పర్యాయాలు టి ఆర్ నగర్ కు సర్పంచ్‌గా పని చేశారు. జగిత్యాల పట్టణం ద్వారకా నగర్‌కు చెందిన కొండ శ్రీనివాస్ ఏబీవీపీలో చురుకైన విద్యార్థిగా పనిచేశారు. ఆయన ఆకస్మిక మరణ వార్త తెలుసుకున్న పూర్వ ఎబివిపి విద్యార్థులు, సన్నిహితులు, పెద్ద ఎత్తున టి ఆర్ నగర్ కు తరలివచ్చి శ్రీనివాస్ పార్థివ దేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం వెలిబుచ్చారు. కాగా శ్రీనివాస్ కు భార్య శారద తో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ప్రభుత్వ విప్‌కు పాలాభిషేకం

**సూర్య, మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామంలోని శ్రీ సీతా రామ స్వామి కొలువై ఉన్న శ్రీ సీతా రామ స్వామి గుట్ట చుట్టూ భక్తులు ప్రదక్షిణలు చేసేందుకు ఆటంకం కలుగ కుండా ఉండేందుకు83లక్షల నిధులతో సీ సీ రోడ్డు మంజూరు చేయించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటానికి శనివారం రోజు గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మస్కెం జలంధర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాజేష్,మండల బి సి సెల్ ప్రధాన కార్యదర్శి మరిపెల్లి స్వామి గౌడ్, మండల సీనియర్ నాయకులు ఊరుమడ్ల నర్సయ్య, నాయకులు ముస్కెమ్ కృష్ణ,దప్పు ప్రేమ్ సాగర్,ఎండీ అన్వర్,ఎం డీ జాఫర్, మూస్కెం నారా యణ, మస్కెం నాగరాజు,జక్కుల రాజేష్,ముక్కెర రమేష్, మంగలి యెర్ర య్య, దుంపల శ్రీనాథ్,సుధబోయిన రాజేష్,మహిళా ప్రెసిడెంట్ జంగిలి స్వప్న,నందగిరి జల, కుంట శంకర్, మునుగురి హన్మంతు,అగ్గిమల్ల అంజయ్య,మూస్కెం క్రాంతి,దోనిపాల కొండయ్య అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 20 అక్టోబర్ 2024




# విద్యార్థి విద్యాభివృద్ధికి స్టడీ కార్నర్ ఎంతగానో దోహదం చేస్తాయి

**- ఉపాధ్యాయుడు స్వంత ఖర్చులతో - రూ.50 వేల విలువ చేసే వస్తువుల పంపిణీ**

**- అభినందించిన జిల్లా విద్యాధికారి మాధవి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యార్థులకు విద్యాభివృద్ధికి స్టడీ కార్నర్ ఎంతగానో దోహదం చేస్తాయని పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డి.మాధవి అన్నారు. రామగిరి మండలం బేగంపేట జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం గణిత ఉపాధ్యాయుడు మల్క రాంకిషన్ రావు,అతని మిత్రులు రూ.50 వేల విలువ చేసే వస్తువులను పంపిణీ కార్యక్రమం కు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. స్టడీ కార్నర్ పేరుతో పేద విద్యార్థులకు వాటిని ఆమె అందజేశారు. ఒక ఇంట్లో చదువుకునే విద్యార్థి ఉన్నాడంటే, తప్పకుండా స్టడీ కార్నర్ ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఇక్కడ విద్యార్థికి తనకు ఇష్టంతో, ఆహ్లాదకరంగా చదువుకోవడానికి అవకాశం ఉండాలని అన్నారు. తనకు అనువైన ప్రదేశం లో విద్యార్థి చదువుకుంటే తొందరగా మెదడుకు ఎక్కుతుందన్నారు. 10వ తరగతి అయిపోతున్న విద్యార్థులం దరికీ ఇది ఎంతగానో దోహద చేస్తాయని అన్నారు. 10వ తరగతి పూర్తి అవుతున్న విద్యార్థులు అందరూ స్పష్టంగా ఒక లక్ష్యాన్ని కలిగి ఉండాలని, ఆ లక్ష్యాన్ని చేరుకోవాలంటే, ఇష్టంతో చదవాలి ఆమె కోరారు. పాఠశాలలో పనిచేసే గణిత ఉపాధ్యాయుడు మల్కా రాంకిషన్ రావు తన మిత్రులు తులసిరావు, డాక్టర్ రవితేజ, శ్యామ్‌ల ఆర్థిక సహకారంతో ఈ వస్తువులు కొనుగోలు చేయడం జరిగింది. స్టడీ కార్నర్ ఏర్పాటు ఆలోచన ఒక అద్భుతమని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇవి చాలా అవసరమని, ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. పదవ తరగతిలోని 23 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 2,200లతో మొత్తం రూ.50,600/-లతో విలువైన వస్తువులు కొనుగోలు చేసి అందించడం గొప్ప విషయమన్నారు. ఒక టేబుల్, ఒక చైర్, ఒక రైటింగ్ ప్యాడ్, ఒక ఎల్.ఈ.డి ల్యాంప్‌లు అందించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడు మల్కా రాంకిషన్ రావును ఆమె అభినందించారు. ఇలా ప్రతి ఒక్కరూ ఈయన స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం లూర్దు మేరీ, ఉపాధ్యాయులు రాంకిషన్ రావు, శ్రీనివాస్, సంపత్ కుమార్, గీతా రాణి, శ్రీనివాస్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో మోటివేషన్ ప్రోగ్రామ్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ ఆధ్వర్యంలో సిరి ఫంక్షన్ హాల్‌లో ప్రముఖ సైకాలజిస్ట్, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ అయిన తిరునగరి శ్రీహరిచే విద్యార్థినీ విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ స్వాగత ఉపన్యాసంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీహరి విద్యార్థినీ విద్యార్థులకు పలు ప్రేరణ కలిగించే కథలను చెప్పి, వారిలో స్ఫూర్తిని నింపారు. అలాగే పిల్లలు ఎలాంటి ప్రవర్తన అలవర్చుకోవాలి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలతో ఎలా ప్రవర్తించాలి, భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే పిల్లలలో ఉండాల్సిన మంచి లక్షణాల గురించి వివరించారు. తన ఉపన్యాసంలో పిల్లలను భాగస్వాములను చేస్తూ వారితోనే పలు విషయాలను చెప్పిస్తూ, మిగతా పిల్లలకు కూడా మన ఆలోచనా విధానం ఎలా ఉంటే మనల్ని అందరూ గుర్తిస్తారు అనే విషయాలను వారు ప్రత్యక్షంగా నేర్చుకునేలా వివరించారు. పిల్లలు ఏకాగ్రతతో టీచర్లు చెప్పిన పాఠాలను విని, మళ్ళీ ఒకసారి చదువుకుంటే అది చాలా రోజులు గుర్తుండి పోతుందని, అందుకే పిల్లలంతా తమ లక్ష్యాలను చేరుకోవాలంటే పట్టుదల, క్రమశిక్షణ ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. మనల్ని మనం నమ్మితే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని అన్నారు. అందుకే ముందుగా మన పట్ల మనకి నమ్మకం ఉండాలన్నారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కాలంలో పిల్లలంతా సోషల్ మీడియా ప్రభావంతో తమ చదువుని నిర్లక్ష్యం చేస్తూ, తమ ప్రవర్తన, క్రమశిక్షణ లేకుండా తయారవుతున్నారని, ఈ రకమైన మోటివేషన్ క్లాసెస్ నిర్వహించడం వల్ల వారు కొంతనైన మారి, సమాజం గర్వపడే స్థాయికి ఎదగాలనే ఒక ఆశయంతో ప్రముఖ మోటివేటర్ శ్రీహరిచే కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పిల్లలకి అద్భుతమైన విషయాలను చెప్పి, వారిలో మార్పు వచ్చేలా కృషి చేసిన శ్రీహరికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి క్రీడాకారుడు పోరాడాలి

**- రీజియన్ స్థాయి ఫుట్ బాల్ పోటీలు ప్రారంభం**

**- ఏపీఏ ఎస్వోటు జీఎం బండి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



క్రీడల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి క్రీడాకారుడు పోరాడాలని ఏ.పీ.ఏ డివిజన్ ఎస్.ఓ.టూ జీఎం బండి సత్యనారాయణ అన్నారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సెంటినరీ కాలనీ స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి ఫుట్ బాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఎస్వోటు జీఎం బి.సత్య నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడల్లో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు జూపాక రాంచందర్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వర రావు,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి వడ్లకొండ.సునీల్ ప్రసాద్,స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ కె.వి.నరసింహారెడ్డి, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాంపల్లి, బోజన్నపేట, కొత్తపల్లి, పెద్దబొంకూర్ గ్రామాల్లో ఎంపీడీఓ శ్రీధర్ పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ రికార్డులు, డంపింగ్ యార్డులు, రోడ్డు వెంట నాటిన మొక్కలు పరిశీలించారు. ఆయన వెంట ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సోనియా, నరేష్, సురేందర్ రావు, శ్రీనివాస్ ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

**సూర్య ధర్మారం**

ధర్మారం మండలంలోని గోపాలరావుపేట బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అరెల్లి రాజేశం గారి తండ్రి అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుం బాన్ని శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి కుటుంబాన్ని పరామ ర్శించి వారికీ ధైర్యం చెప్పారు. బోట్లవనపర్తి గ్రామానికి చెందిన గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు సిరికొండ మల్లేశం తండ్రి రాజయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రచూరి శ్రీధర్ మేడారం సింగిలవిండో అధ్యక్షులు ముత్యా ల బలరాం రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి పెంచాలా రాజేశం కూరపాటి శ్రీనివాస్ ఆవుల వేణు మాజీ సర్పంచ్ జనగామ రాజయ్య సతీష్ రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలి

**- పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు**

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధి కారులను ఆదేశించారు.శనివారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ధర్మారం మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియను, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధర్మారం మండలం బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 375లోని ప్రభుత్వ భూమి 23 ఎకరాల 8 గుంటల సర్వే పనులను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖిలా వనపర్తి గ్రామంలో ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పూర్తయిందని, బొమ్మ రెడ్డి పల్లి గ్రామంలో అదనపు బృందాలను ఏర్పాటు చేసి త్వరగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కు సూచించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, ధర్మారం తహసిల్దార్ ఆయూబిద్దున్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్లకు స్వయం ఉపాధి పై అవగాహన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని ట్రాన్స్జెంటర్లకు అన్ని రకాల రక్షణ సౌకర్యాలు కల్పిస్తు న్నామని జిల్లా సంక్షేమ అధికారి ఎన్. వేణుగోపాల్ అన్నారు. శని వారం జిల్లా సంక్షేమ కార్యాలయంలో జిల్లా పర్యవేక్షకులు కే.రాజయ్యతో కలిసి ట్రాన్స్ జెండర్‌లకు స్వయం ఉపాధి, విద్య, ఆరోగ్య, గృహ సంబంధి త అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్ జెండర్లు ఎదుర్కొంటున్నటువంటి లింగ వివక్షత, తదితర సమస్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సీడీపీవో ఆర్. అలేఖ్య, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ కె. అనిల్ కుమార్, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ కౌన్సిలర్ సి.హెచ్. సమత, ట్రాన్స్ జెండర్స్ జిల్లా అధ్యక్షురాలు కామేశ్వరి, కావ్య, సాలోని, లాస్య, అలకనంద, ధరణి దుర్గా పాల్గొన్నారు.

## గుంజపడుగు మినీ ఏటీఎం దొంగలు

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం గుంజపడుగు గ్రామంలో మినీ ఎటిఎంలో దొంగలు రోజురోజుకూ రెచ్చిపోతున్నారు. గతంలో గుంజపడుగు గ్రామంలోని ఎస్బిఐ బ్యాంక్‌లో దొంగలు పడి డ్యూటీ చేశారు. అక్కడ ఇక్కడ అనే తేడా లేదు ఎక్కడబడితే అక్కడే దొంగతనాలకు పాల్పడు తున్నారు.తాజాగా మంథని మండలం గుంజపడుగు గ్రామం లోని మినీ ఏటీఎంలోకి శుక్రవారం సాయంత్రం ఓ ముసుగు దొంగ చొరబడ్డాడు. డబ్బు దోచుకోవడానికి ప్రయత్నం చేశాడు.ఏటీఎంలో ఉన్న మహిళను కత్తితో బెదిరించాడు.అదే సమయంలో కొందరు స్థానికులు అటుగా రావడం తో దొంగ అక్కడినుంచి పారిపోయినట్టు తెలిసింది. దొంగకు సంబంధించిన వీడియో సీసీ కెమెరాలో లభ్యమయ్యాయి. దొంగను ఎవరైనా గుర్తు పడితే మంథని పోలీస్ స్టేషన్‌లోని ఎస్ఐ, సీఐకి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి తెలుపగలరని పోలీసులు పేర్కొన్నారు.

## ధరణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి

**- పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు**

**- అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ధరణి అప్లికేషన్‌లు పెండింగ్ ఉండకుండా చూడాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం పాలకుర్తి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. పాలకుర్తి మండలంలో మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సకాలంలో వాటిని జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో తహసిల్దార్ జ్యోతి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై, బెల్ట్ అందించిన పొన్నం యువసేన

## - ముఖ్య అతిథిగా హాజరైన సర్దార్ రవిందర్ సింగ్

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెం పల్లి ప్రభుత్వ పాఠశాలలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో హై స్కూల్ విద్యార్థులకు టై, బ్యాడ్జ్, బెల్ట్‌లను అందించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అభ్యర్థి రవిందర్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు టై, బెల్ట్‌లను అందజేసారు. ఈ సందర్భంగా రవిందర్ సింగ్, పొన్నం అనిల్ గౌడ్ మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో చదివితే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ప్రభుత్వ



పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. మన్నెంపల్లి పాఠశాల లో 10 వ తరగతిలో 9,10 జిపి సాధించిన విద్యార్థులను ఉచితంగా చదివిస్తానని హామీ ఇచ్చారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్,ప్రాధానోపాధ్యాయులు మోహన్ రావు, మంజుల, సిరికొండ శ్యామల, గోవింద రావు,నార్ల అశోక్,రావుల శ్రీనివాస్,కెమసరం తిరుపతి, పారునంది సంపత్, , బీనపల్లి బాలయ్య,పోతుగంటి సంపత్, కోలిపాక రాజమొగిలి,కోయాడ రాములు, కెమెరా సంపత్,గుర్రం జగదీష్, సుధగోని సదయ్య,ధరిపెల్లి వేణు,బినపెల్లి సంపత్,కెమెరా నిరంజన్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కళాభారతికి పూర్వ వైభవం పట్ల హర్షం

**సూర్య, హుజురాబాద్**

జిల్లా కేంద్రంలోని కళలకు నిలయమైన కళాభారతికి పూర్వ వైభవం తేవడానికి జిల్లా కలెక్టర్ పూను కోవడం పట్ల కళాకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విష్ణు దాసు గోపాల రావు హర్షం వ్యక్తం చేశారు. కళాభారతిలో గతంలో అనేక సాంస్కృతిక ప్రదర్శనలు కళాకారులకు నిలయంగా ఉండేదని తర్వాత కాలంలో కళాభారతిలో ప్రదర్శనలు ఇవ్వలేకపోవడంతో కళాకారులు ఇబ్బంది పడేవారని అన్నారు. జిల్లా కలెక్టర్ ముందుకు రావడం, దానికి పూర్వ వైభవం తేవడానికి ప్రయత్నించడం హర్షనీయమని అన్నారు. ఈ సమావేశంలో కళాకారులు కెడి రాజు, అనిల్ కుమార్, ఎం. రమేష్, ఆవునూరి సుధాకర్, పంజాల రాం నారాయణ గౌడ్, చొల్లేటి రాజన్న, సదానందం, సౌకత్, బుర్ర నటరాజ్, బంగారం, కిషన్, బాబు రావు, రాజూరి రాజు, ఇంద్రకరణ్, దప్పు సురష్, తిరుపతి పాల్గొన్నారు.

## వానాకాలం రైతు భరోసాను ఎగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే

**సూర్య, వీణవంక**

కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందని, వానాకాలం రైతు భరోసాను ఎగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే అని తన్నీరు హరీష్ రావు టీం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు హరీష్ వర్మ అప్పని మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసిందని, లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందని, రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగిందని ఆరోపించారు. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారని ఎద్దేవా చేశారు.

## 21 నుండి ఎస్ఏ -1 పరీక్షలు ప్రారంభం

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 21వ తేదీ నుండి 28వ తేదీ వరకు సమ్మేటివ్ అసెస్మెంట్-1 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 1వ తరగతి నుండి 6 తరగతి వరకు, హైస్కూల్ విభాగంలో 8 పదవ తరగతి లకు ఉదయం జరుగునని, మధ్యాహ్నం 7వ, 9వ తరగతులకు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఉదయం 9.15 నిమిషాల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 1.15 గంటల నుండి 4.15 నిమిషాల వరకు జరుగునని ఆయన తెలిపారు. 21వ తేదీ సోమవారం తెలుగు/ గణితము, 22వ తేదీ మంగళవారం ఆంగ్లము/ హిందీ/ భౌతిక శాస్త్రము, 23వ తేదీ బుధవారం గణితము /ఆంగ్లము/ జీవశాస్త్రము, 24వ తేదీ గురువారం టీవీఎస్/సాంఘిక శాస్త్రం, 25వ తేదీ శుక్రవారం గణితము/ తెలుగు, 26వ తేదీ శనివారం సామాన్య శాస్త్రం/ హిందీ, 28వ తేదీ సోమవారం ఆంగ్లము నిర్వహిస్తారని ఆయన తెలిపారు. 1 నుండి 5వ తరగతి వరకు 24 వ తేదీ వరకే పరీక్షలు పూర్తవుతాయని 7వ తరగతి వరకు 26వ తేదీ వరకు పూర్తవుతాయని, మిగతా తరగతులకు 28వ రోజు పూర్తవుతాయని ఆయన తెలిపారు. పరీక్ష నిర్వహణ ప్రభుత్వం నిర్ణయించిన సమయంలోనే నిర్వహించాలని ఆయన తెలిపారు.

## ఉపాధ్యాయులకు ఓటు నమోదు దరఖాస్తుల ఫామ్‌లు పంపిణీ

**సూర్య మల్యాల**



ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలోభాగంగా శనివారంమల్యాల మండలంలోని నూక పల్లి రామన్నపేట ఓబులాపూర్ రాంపూర్ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులకు పీ ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అబ్దుల్ జమీల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగాల శంకరయ్యఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు దరఖాస్తుల ఫామ్‌లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శ కిరణ్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆల్ క్యాటరింగ్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏర్పాటు

**సూర్య, వీణవంక**



తెలంగాణ ఆల్ క్యాటరింగ్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏర్పాటు శనివారం జరిగింది. తెలంగాణ ఆల్ క్యాటరింగ్ మాస్టర్స్ అండ్ హెల్పర్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా మొహమ్మద్ నాసిరుద్దీన్, ఉపాధ్యక్షులు ఎండి. పాషా, సెక్రెటరీ ఎండి. షాహేదా, జాయింట్ సెక్రెటరీ ఎండి. రాజ మహమ్మద్, ట్రెజరర్ కొలిపాక సదయ్య, ఎగ్జిక్యూట్ మెంబర్స్ మైసా రమేష్, సామాల సదానందంలు ఎన్నికయ్యారు. త్వరలో జిల్లా స్థాయి, మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తామని, అలాగే మన కష్టానికి తగిన ప్రతిఫలం తీసుకోవాలని, సమాజంలో మంచి గుర్తింపు పొందాలని రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ నసీరుద్దీన్ ఈ సందర్భంగా కోరారు.

## సాయి చిత్ర రాజుకు శ్రీ సాయి మహానుభావా పురస్కారం

**సూర్య-మానకొండూరు**



షిరిడి సాయిబాబా 108వ జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు చెందిన శ్రీ సాయి జయ సాయి ట్రస్ట్ సాచిత్ర రాజు పోషించిన శిరిడి సాయిబాబా పాత్రకు శ్రీ సాయి మహానుభావా జాతీయ పురస్కారం అందజేశారు.కాగా శనివారం మానకొండూరు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు సాయి చిత్ర రాజుకు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానకొండూరు చెందిన సాయి చిత్ర రాజు గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు చెందిన శ్రీ సాయి జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాటకంలో సాయిబాబా పాత్రలో జీవించిన రాజుకు ఈ అవార్డు రావడం ఎంతో సంతోషదాయకమన్నారు. రానున్న రోజుల్లో రాజు మరిన్ని అవార్డులు పొందాలని ఆశిస్తున్నట్లు వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు రామంచ గోపాల్ రెడ్డి, మర్రి కొండయ్య, శాతరాజు యాదగిరి పాల్గొన్నారు.

## వడ్లు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య సైదాపూర్**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్మయి నిర్వాహకులను ఆదేశించారు. మండలంలోని దుద్దెనపల్లి ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆమె సందర్శించారు. ఐకేపీ మహిళల తో ఆమె మాట్లాడుతూ రై తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణను పూర్తి చేయాలన్నారు. హమాలీల కొరతను తీర్చేందుకు అవసరమైన లేబర్‌ల ను సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు ఇవ్వాలన్నారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులను సంప్రదించి గన్నీబ్యాగులను సమకూర్చుకోవాలన్నారు. రైతులు వాతావరణ పరిస్థితులను అంచనావేస్తూ ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలన్నారు. రైతులు వడ్లను తూర్పరా వట్టి వ్యవసాయ విస్తరణ అధికారి చే ఎఫ్ ఏ క్యూ సర్టిఫికెట్ తేమ శాతం 17 ఉన్న వరిధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లులకు తరలించాలని సూచించారు. ఉన్నతాధికారుల సాయం కోసం సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దూలం మంజుల చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి సీఈఓ శ్రీధర్ గుండారపు శ్రీనివాస్ తాళ్లపల్లి వెంకటేశం సమ్మయ్య నిర్వాహకులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని భూపతిపూర్, బోర్నపల్లి గ్రామాల్లో ఇటీవల మరణిం చిన వారి కుటుంబాలను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. మండలంలోని భూపతి పూర్ గ్రామ మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్ తల్లి లక్ష్మి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను,అలాగే జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ మేన మామ,బోర్న పల్లి మాజీ సర్పంచ్ చెన్నమనేని ఆనంద్ రావు ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వీరి వెంట మండల, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి జిల్లాల స్థాయి క్రీడలకు ఎంపికైన గ్రీన్ వుడ్ విద్యార్థులు

**సూర్య,రాయికల్**



గత మూడు రోజుల నుంచి జగిత్యాల జిల్లా స్థాయిలో జరుగుతున్న అథ్లెటిక్స్ పోటీలలో రాణించి,ఉమ్మడి జిల్లాల స్థాయి క్రీడలకు రాయికల్ పట్టణానికి చెందిన గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు.అండర్ 14 (హై జంప్) బాలికల విభాగంలో మొదటి స్థానంలో జోగుల నక్షత్ర, బాలుర విభాగంలో ద్వితీయ స్థానంలో బోడిగం రిషిందర్,కబడ్డీ విభాగంలో మొదటి స్థాయిలో యగ్నేశ్వర్,వాలీబాల్ విభాగంలో నల్ల గాయత్రి, ఆరాధ్యలు ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగే క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారు. కాదా వీరిని కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

## తెలంగాణ ఉద్యమ కారులకు స్వాగతం

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలంలో శనివారం ప్రవేశించిన తెలంగాణ ఉద్యమ కారులకు బీర్‌పూర్ గ్రామానికి చెందిన సల్ల లక్మన్ గర్వకుర్తి రమేష్ స్వాగతం పలికారు. అదిలాబాద్ జిల్లా నుండి హైదరాబాద్ వరకు ప్రారంబించిన పాదయాత్ర చేస్తున్న తెలంగాణ ఉద్యమ కారులు రాష్ట అధ్యక్షుడు శ్రీ శైలం అయణ అనుచరులతో చేపట్టిన పాద యాత్రకు మద్దతుగా బీర్‌పూర్ గ్రామానికి చెందిన లక్మన్ రమేష్ వారికి స్వాగతం పలికారు రేపు జరుగా బోయే సమావేశంలో పాల్గొన నున్నట్లు తెలియ జేసినారు.

## జాతీయ తృణధాన్యాల ఉత్పత్తుల ప్రదర్శనలో జగిత్యాల మండల సభ్యురాలు

**సూర్య జగిత్యాల**



హైదరాబాద్‌లో జరిగిన జాతీయ తృణధాన్యాల(మిల్లెట్స్) ఆహార పదార్థాల తయారీ ప్రదర్శన కు జగిత్యాల జిల్లా,జగిత్యాల రూరల్ మండలం, జాబితాపూర్ గ్రామానికి చెందిన ధనలక్ష్మి మహిళ సంఘం సభ్యురాలు భారతపు శ్యామల తయారు చేసే ఆహార ఉత్పత్తుల ప్రదర్శనకి వెళ్లడం జరిగింది. ఇట్టి ప్రదర్శన రెండు రోజులు పాటు జరిగినది. తెలంగాణ రాష్ట్రం నుండి రెండు యూనిట్లు ఒకటి గద్వాల జిల్లా నుండి ఇంకోటి జగిత్యాల జిల్లా నుండి ప్రదర్శన కు ఎంపిక అవ్వడం అభినందనీయం అని జిల్లా ఐకేపీ సెర్ప్ అధికారులు, మండల సెర్ప్ అధికారులు,గ్రామ స్థాయి సిబ్బంది, మండల, గ్రామ సమాఖ్య సభ్యులు అభినందించడం జరిగింది.

## జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన మండల విద్యార్థులు

**సూర్య,రాయికల్**



ఎస్ జి ఎఫ్ జగిత్యాల జిల్లా స్థాయి అండర్ 17, అండర్ 14 సంవత్సరాల బాలుల అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో రాయికల్ మండల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు మండల వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. రామాజీపేట ఉన్నత పాఠశాలకు చెందిన కుంట రమేష్(ట్రిబుల్ జంప్)ద్వితీయ స్థానంలో,భూపతిపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన నందకిషోర్ (హై జంప్)లో మొదటి స్థానాన్ని సాధించాడు.అలాగే టీఎస్ మోడల్ స్కూల్ చెందిన శ్రీ వర్ధన్ (హై జంపు)లో మొదటి స్థానాన్ని,గ్రీన్వుడ్ హై స్కూల్‌కు చెందిన రిషిందర్ (హై జంపు)లో ద్వితీయ స్థానాన్ని సాధించాడు.కాగా వీరిని రాయికల్ మండల వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్,పుర్రె రమేష్,ప్రతాప్ రెడ్డి,సత్య వర్ధన్,దివాకర్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంలేకనే దళారులకు ధాన్యం విక్రయాలు

**- మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**- రైతురుణమాఫీ పూర్తి చేయలేదు, రైతుబంధుకు రాం రాం**

**సూర్య, ఇల్లంతకుంట**

కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం లేకనే దళారులకు రైతులు దాన్యం విక్రయించుకుంటున్నారని, దాన్యం విక్రయించిన డబ్బులు ఇస్తారో లేదోననే అపనమ్మకంతో రైతులు దళారులకు విక్రయాలు చేస్తున్నట్లు రైతులు చెప్పినట్లు మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. శనివారం ఇల్లంతకుంట మండలంలో సిరికొండ, రహీంఖాన్ పేట, ఇల్లంతకుంట, పత్తికుంటపల్లే, గాలిపల్లితో పాటు తదితర గ్రామాల్లో బి ఆర్ ఎస్ నాయకుల తో కలిసి విస్తృతంగా మాజీ ఎమ్మెల్యే పర్యటన చేశారు. ఆయా గ్రామాల్లో రైతులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చుడే తప్ప అమలు చేసేదేమీ లేదని,రైతులకు



రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు పూర్తి చేయలేదనిఅధికారంలోకి రాగానే రైతుభరోసా ద్వారా ఎకరాకు 15000లు ఇస్తామని చెప్పి నయపైసా ఇవ్వలేదన్నారు.అకాల వర్షాల కారణంగా ఇప్పటికే వేలాది ఎకరాల్లో వరి పంటలు దెబ్బతిన్నాయని, రైతులు కల్లాల్లో పోసిన ధాన్యం తడిసిపోయిందని,అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు.ఏ ఊరుకు పోయిన రైతులు మా బ్రతుకులు ఇలా అయ్యాయని ఆవేదనలతో చెప్పిన పరిస్థితిఅని,సారూకేసీఆర్ సారు ఉన్నన్ని రోజులు మాకు డోకా లేకుండే ఇప్పుడు మళ్లీ మా బ్రతుకులు ఆగమవు తున్నాయని రైతులు అరిగోసపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కూడా రైతుల నుంచి ధాన్యం పూర్తి స్థాయిలో కొనుగోలు చేసి,డబ్బులు చెల్లించాలని, రైతురుణ మాఫీ పూర్తి చేయడంతో పాటు, రైతుభరోసా ద్వారా ఎకరాకు 15000లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, ఎంద్ర చందన్, బాలకిషన్, రాములు, తిరుపతి పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందన

**సూర్య గంభీరావుపేట**



వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను శనివారం మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులుసంటి గంగారాం, ఉపాధ్యాయ బృందం అభినందించారు. జిల్లా స్థాయిలో జరిగిన కళోత్సవంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగన్నపేట నుండి బి. రాజశేఖర్ దుర్యోధనుని ఏకపాత్రాభినయంతో చక్కని నటనను ప్రదర్శించి జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచాడు. కనువిప్పు అనే నాటకం ద్వారా వృద్ధులను, వృద్ధాశ్రమంలో చేర్చవద్దని ఎనిమిదవ తరగతి విద్యార్థినిలు రిషిక, తేజస్విని, గీతిక, సిరి చాలా చక్కని సందేశాన్నిచ్చారు. 9వ తరగతి విద్యార్థిని పి.లాస్య శాస్త్రీయ నృత్యంలో ఆదిశక్తి అమ్మవారిలా చాలా చక్కగా నాట్యం చేసి అందరిని ఆకట్టుకుంది. గతనెలలో జరిగిన జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్షలో భాగంగా సెల్ ఫోన్ ఎక్కువగా వాడడం వలన జరిగే అనర్థాలను 8వ తరగతి విద్యార్థులు నాటకీకరణ చేసి చాలా చక్కని సందేశాన్నిచ్చి జిల్లాస్థాయిలో తృతీయ బహుమతిగా 750 గెలుచుకున్నారు. నాటకంలో పాల్గొన్న విద్యార్థులకు తెలుగు ఉపాధ్యాయులు ముత్యాల నరేందర్, కాల్వ రాజయ్యలు మంచి పుస్తకాలతోపాటు 500 బహుమానం అందించారు.ఎస్ జిఎఫ్ గేమ్స్‌లో భాగంగా 7వ తరగతి విద్యార్థి రాఘవ గద్వాల జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రికెట్ గేమ్ లో పాల్గొని ఉత్తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నాయకులు

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలంలోని గోపాల్ రావు పల్లె గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేల్ముల స్వరూప తిరుపతిరెడ్డి,ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మి మద్దతు ధరను పొందాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింగ్గం గౌడ్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, పొన్నాల లక్ష్మణ్,మీరాల శ్రీనివాస్ యాదవ్,మునిగల రాజు,చుక్క రాజ శేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అరవై ఏండ్ల కల సాకారం

**- రోడ్ కు1 కోటి 30 లక్షలు మంజూరు**

**- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షిరాభిషేకం చేసిన గ్రామస్తులు**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మంగళ్ళపల్లి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ చిత్రపటానికి శనివారం గ్రామస్తులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..60 ఏండ్ల నుంచి మా గ్రామానికి రోడ్ సౌకర్యం లేక ఇబ్బందులు పడ్డామని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ 1 కోటి 30 లక్షల నిధులు మంజూరు చేశారని ఆనందం వ్యక్తం చేశారు.సుద్దాల క్రాస్ రోడ్ నుండి మంగళ్ళపల్లి గ్రామానికి రోడ్ మంజూరు చేసిన ప్రభుత్వ విప్ గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుద్యోగులాపై లాఠీచార్జిని ఖండించిన బిఆర్ఎస్వి

**సూర్య సిరిసిల్ల టౌన్**



గ్రూప్ వన్ అభ్యర్థులపై పోలీసుల లాఠీ చార్జీ చేయడం అమానుషమని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు.సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో వారు మాట్లాడుతూ హైదరాబాద్ అశోక్ నగర్‌లో గ్రూప్ వన్ అభ్యర్థులు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన చేస్తున్న నిరుద్యోగ యువతీ,యువకులపై పోలీసులు భయభ్రాంతులకు గురిచేస్తూ వారిపై విచక్షణ రహితంగా లాఠీచార్జి చేయడం దూరదృష్టకరమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను నమ్మించి మోసం చేయడంలో వారికి వారే సాటని ఈలాఠీచార్జితో తెలిసిపోయిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 29నీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులని నమ్మించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇప్పుడు వారిపైనే లాఠీఛార్జ చేయించడం సరికాదని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ ధోరణి మార్చుకొని గ్రూప్1 అభ్యర్థులకు తగిన పరిష్కారం చూపించాలని వారు అన్నారు. నిరుద్యోగులకు బిఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,కోడం వెంకటేష్,వావిలాల సాయి, ఒగ్గు అరవింద్,ముడం సాయి,అరవింద్,అనిల్ గౌడ్,నరోజు వెంకటేష్,నవీన్,నెల్లూట్ల అభి తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగి ఏవో ప్రియదర్శిని

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల నూతన ఏవో గా మార్క ప్రియదర్శిని నియమతులు కాగా శనివారం రుద్రంగిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. రుద్రంగి గతంలో చందుర్తి ఏవో అదనంగా బాధ్యతలు నిర్వహించగా రుద్రంగి ఏవో మార్క ప్రియదర్శిని నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనుల భూ సేకరణకు 6.96 కోట్లు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**



వేములవాడ-తిప్పాపూర్ హై లెవెల్ బ్రిడ్జి భూసేకరణకు ప్రభుత్వం 6.96 కోట్లు మంజూరు చేసి కలెక్టర్ ఖాతాలో జమ చేసిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2015లో ప్రారంభమైన వేములవాడ తిప్పాపూర్ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు భూసేకరణ నిధులు కేటాయించకపోవడంతో గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయాయని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లగా భూసేకరణ నిమిత్తం 6 కోట్ల 96 లక్షల నిధులు మంజూరు జిల్లా కలెక్టర్ పిడి ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు.ఈ హైలెవెల్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ప్రకటనలో తెలిపారు.

## పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలి

**- హెచ్ ఎం శిరీష**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంతోపాటు అంబేద్కర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో తల్లి దండ్రుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం శిరీష మాట్లాడుతూ తల్లితండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని సూచించారు. ప్రతి నెలలో మూడవ శనివారం పోషకులు సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి పిల్లల తల్లితండ్రులు తప్పక హాజారు కావాలని కోరారు. చదువు విషయంలో పిల్లలలో ఏమైనా సందేహాలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్, రఘుపతి, గజాన్, స్కూల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్, మాజి ఎస్ ఎం సి చైర్మన్ జోసెఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## హిందూ సనాతన ధర్మాన్ని కాపాడండి

**- డిప్యూటీ తహసిల్దారుకు విహెచ్పి నాయకుల వినతి**

**సూర్య వేములవాడ**



తెలంగాణ రాష్ట్రంలో హిందూ సనాతన ధర్మాన్ని కాపాడాలని శనివారం విశ్వ హిందూ పరిషత్ నాయకులు డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత 15 రోజుల నుంచి హిందూ దేవి-దేవతల ఆలయాలపై, పండగలపై తీవ్రవాదులు దాడులు చేయడం హిందూ మనోభావాలు దెబ్బతీయటమేనని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మతోన్మాదులపై చట్టపరమైన చర్యలు తీసుకుని హిందువుల ఆలయాలను, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్, గౌరీశెట్టి శ్రీనివాస్,హరీష్, కొమురవెల్లి వికాస్,ఆడేపు శ్రీనివాస్,రాజేందర్ ఆందస్ శ్రీనివాస్,నాంపల్లి నర్సయ్య పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డులు అందజేత

**సూర్య తంగళ్ళపల్లి**



సారంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఐడి కార్డులను కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్ అందజేశారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు బదిలీ పై వెళ్ళుతున్న ఎల్లయ్య,శ్రీనివాస్ లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుగ్గిళ్ళ రాములు, md. హనీఫ్,జింక ఆనందం,వంగపెల్లి శ్రీనివాస్,కోల శ్రీనివాస్, సుంకటి మహేష్, గుండి పరశురామ్,గుగ్గిళ్ళ శరత్, గుగ్గిళ్ళ అభిషేక్,గుగ్గిళ్ళ హరికృష్ణ,కోల సాయి,రాధ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నిధుల కేటాయింపు కోసం కలెక్టర్‌కు వినతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరంలో గత ప్రభుత్వ సమయంలో ప్రారంభించిన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కరీంనగర్ ఎంఎల్ఏ గంగుల కమలాకర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికిని కోరారు.పట్టణ ప్రగతి కార్యక్రమం నుండి ముఖ్యమంత్రి సహాయ నిధి నిధుల నుండి సమీకృత కూరగాయల మార్కెట్లను నిర్మించుటకు నిధులు మంజూరు చేయబడినవి. గత ప్రభుత్వ పాలనలో ప్రారంభించబడి పూర్తి కావస్తున్న దశలో నూతన ప్రభుత్వం ఏర్పడినది. వాటికి చెల్లించవలసిన చెల్లింపులు జాప్యం వలన పనులు నిలిచిపోయినవి. అట్టి పనులకు కావలసిన నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు పొందుటకు కోరినారు. వెంటనే తగు చర్యలు తీసుకొని పనులు ప్రారంభించాలని



తెలిపినారు. కరీంనగర్లో ప్రతిష్టాత్మకంగా అత్యంత ఆధునిక కళాభవనం నిర్మించడానికి ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ ప్రాంగణంలో అమృత వర్షిని సాంస్కృతిక కళా భవనం నిర్మించుటకు ముఖ్యమంత్రి హామీనిధుల నుండి, పట్టణ ప్రగతి నిధుల నుండి మంజూరు కాబడి పనులు ప్రారంభించబడినవి. కానీ పూర్తి కావస్తున్న దశలో నిధులు లేని కారణంగా అట్టి పనిని కూడా అధికారులు ఆపివేసినారు. కావున అట్టి పనిని కూడా వెంటనే ప్రారంభించుటకు తగు చర్యలు తీసుకొనుటకు కోరినారు. కొత్తపల్లి మున్సిపల్ పరిధిలో గత మూడు దశాబ్దాల క్రితం ఎస్సీ మరియు బీసీ నిరుపేద కుటుంబాలకు సర్వే నంబర్ 272 ప్రభుత్వ భూమిలో ఇంటి పట్టాలు ఇవ్వడం అయినది. కానీ ఇప్పటి వరకు ఆ కుటుంబాలు పట్టి స్థలాలలో నిర్మాణాలు చేపట్టబడలేదు. కావున వెంటనే ఇట్టి విషయమై అనిరుపేద కుటుంబాలకు గృహ నిర్మాణాలకు అనుమతించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరినారు. ఎంఎల్ఏ వెంట జమీలొద్దీన్, నగర కార్పొరేటర్లు తుల బాలయ్య, జంగిలి సాగర్, డిందిగాల మహేష్, నక్క కృష్ణ, కోల సంపత్, దావా కమల మనోహర్, కర్ర సూర్య శేఖర్‌లు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మరక్షణకు కర్ర సాము అవసరం

## - జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాధికా జైస్వాల్

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగాహెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా కర్ర సామును కుంగ్ ఫు మాస్టర్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ శిబిరం ముగింపు వేడుకలను శనివారం సిరిసిల్లలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాధికా జైస్వాల్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమహిళల ఆత్మరక్షణలో కర్ర సాము చాలా ముఖ్యమని,ప్రతిమహిళ,యువతులు కర్ర సాము నేర్చుకుందుకు ముందుకు రావాలని అన్నారు.హెల్పింగ్ హార్ట్స్ ఉచిత కర్ర సాము శిక్షణ ఇవ్వడం అభినందనీయం అని అన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా అంతట



నిర్వహించడానికి ముందుకు రావాలని హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థను కోరారు.ఈ శిక్షణలో 70 మంది బాలికలు, మహిళలు కర్ర సాములో శిక్షణ పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హెల్పింగ్ హార్ట్స్ వ్యవస్థాపకులు కె.పున్నంచందర్ మాట్లాడుతు యువతుల్లో,మహిళల్లో ఆత్మస్థైర్యం పెంపొందించడమే లక్ష్యంగా కర్ర సాము శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.కుంగ్ ఫు మాస్టర్ ఒడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ 150 మంది పిల్లలకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇచ్చి బెల్టులు, సర్టిఫికెట్ లు ప్రధానం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ కమటం అంజయ్య,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ చింతోజు భాస్కర్, హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు ఆలువాల ఈశ్వర్,ప్రధాన కార్యదర్శి దాసరి తిరుమల, ఎ.వేణు ,శ్రీనివాస్,తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# రైతులను అరిగోస పెడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

## -ఇప్పటికైనా రైతులు, వారి కుటుంబాలు కాంగ్రెస్ ప్రభుత్వం పై గొంతు విప్పండి

## -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడితే రైతులకు ఎట్టి పరిస్థితుల్లో భరోసా ఇవ్వదని తమ బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆనాడే చెప్పారని, రైతు ప్రభుత్వం అంటూ మాయమాటలు చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు రైతులను అరిగోస పెడుతుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం రామగుండం నియోజకవర్గ పరిధిలోని జనగామ గ్రామంలోని రైతుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే విధంగా నిర్వహించిన వంటావార్పు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పంట వేసిన రైతుకే రైతు భరోసా ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించినట్టుగా మంత్రి తుమ్మల కీలక ప్రకటన చేసి రైతులను నమ్మించి గొంతు కోశారని ఆరోపించారు. రైతు భరోసా కోసం రైతులు ఎదురుచూసి.. ఎదురుచూసి కళ్ళు కాయలు కాచిన రైతులు కోతలు కోసి కల్లాలకు వద్దకు వడ్లు తీసుకెళ్లే సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రెస్ మీట్ పెట్టి రైతు భరోసా ఈ పంటకు ఇవ్వలేమని వచ్చే పంటకు చూస్తామని మాట్లాడడాన్ని రైతులు గమనించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మూడు పంటలకు ఒక పంటకు రైతు బంధు కేసిఆర్ ఇచ్చిందేనని, మిగతా రెండు పంటలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎగబెట్టిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు రైతులకు సమాధానం చెప్పాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.10 వేలు కాదు రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తాం, కౌలు రైతులకు, రైతు కూలీలకు కూడా ఇస్తాం అని వంచించి మోసం చేశారని కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు తీసుకున్న రుణమాఫీ ఏక కాలంలో చేస్తామని చెప్పి అనేక వాయిదాలు పెట్టారండి, ఇప్పుడు రైతు భరోసా అందరికీ ఇస్తామని చెప్పి చేతులెత్తేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతులు వారి కుటుంబాలు ఆలోచించాలని, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొంతు విప్పాలని పిలుపునిచ్చారు. మాయమాటలు, దొంగ మాటలు చెప్పి తప్పించుకుంటూ రోజుకొక్క మాట, పూటకొక్క మాట చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులు, నిరుద్యోగులు, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఈశ్వర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయాలని, ప్రజలను తప్పుదోవ పట్టించే



కార్యక్రమాలకు స్వస్తిపలకాలని సూచించారు. ఈ సందర్భంగా జనగామ గ్రామ శివారులోని గోదావరి నది ఇసుకలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులతో కలసి వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రైతుల సమస్యలను తెలుసుకుంటూ వారితో కలిసి ఈశ్వర్ భోజనం చేశారు. రామగుండం మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పోరేటర్లు జనగామ కవిత సరోజిని, శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ వేణీ భూమయ్య, నాయకులు గోపు ఐలయ్య యాదవ్, అచ్చే వేణు, తోకల రమేష్, నూతి తిరుపతి, బొడ్డు రవీందర్, తోట వేణు, ఆడప శ్రీనివాస్, పిల్లి రమేష్, సదానందం, సట్టు శ్రీనివాస్, పొలాడి శ్రీనివాస్ రావు, యాసర్ల తిమ్మెతి, మహిళా నాయకురాలు ముద్దసాని సంధ్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో మైనర్ బాలిక అదృశ్యం....?

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి చెందిన ఓ మైనర్ బాలిక (16) శుక్రవారం నుండి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని సాయిలు - కోమల అనే దంపతుల కుమార్తె ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. శుక్రవారం సాయంత్రం కిరాణం షాప్ కు వెళ్లి వస్తానని ఇంట్లో నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదన్నారు. పలుచోట్ల వెతికిన ప్రయోజనం కనపడకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా సదరు మైనర్ బాలికను శేఖర్ అనే వ్యక్తి మాయమాటలు చెప్పి తీసుకొని ఉండవచ్చు అని అనుమానిస్తున్నారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారని, ఆమె ఆచూకీ తెలిసిన, ఇంకా ఎలాంటి వివరాలు తెలిస్తే పోలీసులకు ఫోన్ చేయాలని, అనుమానితులను ప్రశ్నించిన తరువాత నిజానిజాలు బయటకొస్తాయని హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ తెలిపారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానం

**సూర్య పెద్దపల్లి**

బీసీ కుల గణన, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎనలేని కృషి చేస్తున్నారని జాతీయ బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నా రాయణ అన్నారు. శనివారం హైదరాబాదులోని మంత్రి నివాసంలో ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని రెండున్నర కోట్ల బీసీ వర్గాల ప్రజలు అస్తిత్వ సంక్షోభ పరిష్కారము లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాత్ర కీలకమైందని అన్నారు. బీసీ సమాజానికి ఆర్థిక పరిపుష్టి కలిగించే బిసి కులగనన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం రాజకీయ ఆర్థిక సామాజిక అసమానతలను తుడిచిపెట్టేయడానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు. బీసీల ప్రయోజనాలు సమస్యల పరిష్కారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ద్వారానే పరిష్కరింపబడుతాయని సంపూర్ణ విశ్వాసంతోషాలు బీసీలు ఉన్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తాడూరి తెలిపారు.

# పదోన్నతి పొందిన పోలీసులను అభినందించిన సీపీ

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో హెడ్కా నిస్టేబుళుగా పనిచేస్తున్న ఆరుగురు పోలీసులు ఏఎస్ఐలుగా పదోన్నతి పొందడంతో వారిని ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అభినంది ంచి ర్యాంక్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరింపజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణతో విధులను నిర్వర్తిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని మరింతగా పెంచేలా పోలీసు సేవలు అందించాలని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని, ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఇదే స్ఫూర్తితో మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని పదోన్నతి పొందిన అధికారులకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం కమిషనరేట్ అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్ లు, కమీషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం పాల్గొన్నారు.



# తాళం వేసిన ఇంట్లో చోరీ

## - బంగారం, వెండి ఆభరణాలు చోరీ

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన సంఘటన మండలంలోని వెంకటపూర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మరాటి లచ్చవ్వ గురువారం ఉదయం తన ఇంటికి తాళం వేసి సిరిసిల్లలో నివాసం ఉంటున్న తన పెద్ద కూతురైన బట్టులత ఇంటికి వెళ్ళింది. శుక్రవారం సాయంత్రం తన ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తాళం విరగగొట్టి బిరువలోని తలుపులు తెరచి ఉన్నాయి. బిరువాలోని బంగారు ఉంగరం, 2 తులాల వెండి మొలతాడు, 2తులాల వెండి బ్రాస్లెట్ చోరీ జరిగిందని గుర్తించింది. ఈ ఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కళ తప్పిన పట్టణ పార్కు

## - సందర్శకులకు అనుమతి నిరాకరణ - కోట్ల రూపాయల ప్రజాధనం వృధా

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

బీఆర్ఎస్ ప్రభుత్వం పిల్లలకు ఆటవిడుపు కోసం, పెద్దలకు ఆహ్లాదం కోసం, ఉద్యోగులకు ప్రశాంతత కోసం జిల్లా ప్రజలకు స్వచ్ఛమైన గాలిని, ఆహ్లాదాన్ని, ఆటవిడుపును అందించేలా పదిరలో అర్బన్ లంగ్స్ స్పేస్ పార్కును ఏర్పాటు చేయగా అనతి కాలంలోనే ఎంతోమంది సందర్శకులను ఆకట్టుకున్నది. కాగా పార్క్ నేడు పట్టించుకునే వారు లేక వెల వెలబోతున్నది. ప్రశ్నార్థకంగా పార్కు పోతిరెడ్డిపల్లి ఫారెస్ట్ బ్లాక్ 581 హెక్టార్లు ఉండగా ఇందులో కామారెడ్డి-కరీంనగర్ ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న పదిర అటవీ భూమిలో అర్బన్ ఫారెస్ట్ కోసం 50 హెక్టార్లు కేటాయించి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 50 హెక్టార్ లలో ప్రజలకు అవసరమయ్యే






చిల్డ్రన్స్ ప్లే ఏరియా, గెజిబో, కార్తీకవనం, పిక్ నిక్ ఏరియా, ఔట్ డోర్ క్లాస్ రూంలు, స్కల్ప్చర్ పార్క్, సైక్లింగ్ ట్రాక్, అడ్వెంచర్ పార్క్, వాచ్ టవర్, ట్రెక్కింగ్ పాత్, ట్రీ హౌజ్, ఓట్ డోర్ జిమ్, యోగా షెడ్ ను ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో సహా, ఇతర ప్రాజెక్టుల్లో కోల్పోయిన అటవీ విస్తీర్ణాన్ని పునరుద్ధరించేందుకు సిరిసిల్ల జిల్లాలో 14 వందల హెక్టార్లలో కాంపెన్సెటివ్ అప్ఫారెస్టేషన్ చేసేలా అటవీ శాఖ అధికారులు కృషి చేశారు. రూ. 6కోట్లతో పనులు పూర్తి అయి ప్రారంభానికి సిద్ధమైన పిదప బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో దాన్ని పట్టించుకునేవారు లేక ప్రధాన గేట్ మూసివేసి సందర్శకులకు అనుమతి నిరాకరిస్తున్నారు. దీంతో రూ. కోట్ల ప్రజాధనం వృధాగా మారిందని ఆహ్లాదం కోసం ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ఇందిరమ్మ కమిటీలతో ఎవరికీ న్యాయం జరిగేనో

### - మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు

**సూర్య, బోయినిపల్లి.**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీల ఎంపిక కోసం ఆయా పార్టీ గ్రామ కమిటీలు, వార్డు కమిటీలు ఏర్పాటు చేస్తే ప్రయోజనం కంటే ప్రజలకు నష్టాలు జరిగే అవకాశం ఉందని బోయినిపల్లి మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ అజ్జు అన్నారు.శనివారం ఆయన బోయినిపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గర రాష్ట్రంలోని ప్రజల స్థితిగతులకు సంబంధించిన సామాజిక ఆర్థిక సర్వే రిపోర్ట్ల ఆధారంగా గ్రామసభలు, వార్డు సభల ద్వారా నిజమైన అర్హులను ఎంపిక చేయవచ్చు కదా అని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఇందిరమ్మ కమిటీల సభ్యుల ద్వారా తీసుకొనే నిర్ణయాల వల్ల నిజమైన అర్హులను గుర్తించడంలో విఫలమైతే దీనికి బాధ్యులు ఎవరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్ధిదారుల ఎంపిక కంటే గ్రామ సభల ద్వారానే ఎంపిక చేస్తే అర్హులైన ప్రజలకు న్యాయం జరుగుతుందని ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోని కిష్టంపల్లి, కిసాన్ దాస్ పేట, బొప్పాపూర్, కోరుట్లపేట, సింగారం, బండలింగంపల్లి, నారాయణపూర్, రాగట్లపల్లి, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సబేర గౌస్, ఎంపీడీవో సత్తయ్య, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులు నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, సంఘ వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు దొమ్మటి నరసయ్య, నేవురి వెంకట నరసింహారెడ్డి, గండ్ర ప్రభాకర్ రావు, గోగురి ప్రభాకర్ రెడ్డి, కనకట్ల సుధాకర్, గుండాడి రాంరెడ్డి, గంట లక్ష్మి బుచ్చ గౌడ్, బండారి బాల్ రెడ్డి, మెండె శ్రీనివాస్, ఉస్మాన్, రైతులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే "రసమయి" విస్తృత పర్యటన, పరామర్శలు

**సూర్య, ఇల్లంతకుంట.01.**

మండలంలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఇల్లంతకుంట మండలంలో శనివారం విస్తృతంగా పర్యటించారు. సిరికొండ మాజీ సర్పంచ్ నీలం అంజయ్యను కలిసి పలకరించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తడిసిన ముత్తయ్య తండ్రి తడిసిన రాజ మల్లయ్య మరణించినందున,రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన సీనియర్ రిపోర్టర్ ఏనుగుల మహేందర్ అనారోగ్యానికి గురైనందున, గాలిపల్లి గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుడు బొలుమాల రవి మృతి చెందినందున వారి కుటుంబ సభ్యులను, అలాగే గాలిపల్లి గ్రామంలో అప్పల తిరుపతి మృతి చెందినందున వారి కుటుంబ సభ్యులను, పత్తికుంటపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్



నాయకుడు చింతలపల్లి శ్రీనివాస్ రెడ్డి తల్లి లచ్చవ్వ మృతి చెందినందున, అలాగే పత్తికుంట పల్లెలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జుట్టు నగేష్ తండ్రి జుట్టు కొమురయ్య మృతిచెందినందున, అలాగే పత్తికుంటపల్లె గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న జేరిపోతుల పోచయ్యలను పరామర్శించారు. ఇల్లంతకుంట గ్రామంలో సీనియర్ నాయకులు కొట్టే వెంకన్న రోడ్డు ప్రమాదంలో గాయపడగా, పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాబు సింగ్ ను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి,మాజీ ఎంపిటిసిలు ఒగ్గు నర్సయ్య యాదవ్,గొట్టిపర్తి పర్శరాములు,ఏఎంసి వైస్ చైర్మన్ ఎంద్ర చందన్,రహీంఖాన్ పేట, గాలిపల్లి గ్రామాల మాజీ సర్పంచ్లు బిల్లవేణి పరశురాములు, మల్లుగారి వాణి దేవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ బాలకిషన్, ఒరుపుల రాములు, తోటపల్లి తిరుపతి, సత్యనారాయణ రెడ్డి, బాల గౌడ్, రెడ్డి ముత్యం రెడ్డి, సురేందర్ రెడ్డి,ముత్తరెడ్డి, మనోహర్ రెడ్డి, యారా పెద్ద మల్లయ్య కేశ వేణి శ్రీనివాస్,మురళి,మహిపాల్, శ్రావణ్, గంటి మధు బట్టు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను నియమించాలని ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నిరసన

**సూర్య, వీర్నపల్లి**




వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామంలో ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జిల్లాలోనీ అన్నీ పాఠశాలల్లో పూర్తి స్థాయి ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థులు తల్లి దండ్రులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపెల్లి మనోజ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలల్లో పూర్తి స్థాయి ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు చదువు సరిగ్గా అందడంలేదన్నారు.మారుమూల ప్రాంతంలో మండలంలో ప్రతి గ్రామంలో నీ ప్రభుత్వ పాఠశాలలో ఒక్కరు ఉపాధ్యాయులు ఉండటంతో విద్యార్థులా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా సబ్జెక్టులో బోధించే వారు లేక పాఠాలు ఇంకా మొదలు కానటువంటి పరిస్థితి ఉందన్నారు.జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలల్లో పూర్తి స్థాయి ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించాలన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులను తల్లిదండ్రులను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రేనా, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీశాల శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**సూర్య, సిరిసిల్ల టౌన్**



శ్రీశాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగిసాయి. 800 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 9 నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.చివరి రోజైన శనివారం స్వామివారి ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగిసాయి. నేటి ఉదయం నాగవల్లి, పుష్పయాగం, గ్రామబలి, ధ్వజారోహణం, సప్తవర్ణ పూజ,ఏకాంత సేవ,నివేదన తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించి చివరికి స్వామివారి ఏకాంత సేవ కార్యక్రమం చేపట్టారు. వేదమూర్తులైన బ్రాహ్మణ సమక్షంలో ఈ వార్షిక బ్రహ్మోత్సవాలు 10 రోజులపాటు వైభవంగా జరగగా ఆ వైకుంఠ వాసుడు ప్రతిరోజు వివిధ రకాల వాహనాలపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని సతి సమేతంగా దర్శించుకొని పునీతులయ్యారు.

# బీర్పూర్ నూతన వ్యవసాయ అధికారి బాధ్యతల స్వీకరణ

**సూర్య, బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం నూతన వ్యవసాయ అధికారి (ఏవో) గా ఏం.రాజ్ కుమార్ శనివారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన వ్యవసాయ అధికారికి బీర్పూర్ మండల రైతు వేదికలో మండల పెస్టిసైడ్ డీలర్స్, ఏఈవోలు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన ఏవో మాట్లాడుతూ మండల రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎటువంటి సమస్య ఉన్న తక్షణం పరిష్కరిస్తామని గతంలో కంటే ఇంకా మంచి సేవలు రైతులకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగేళ క్లస్టర్ ఏఈఓ అయ్యోరి వినోద్, కొల్వాయి క్లస్టర్ ఏఈఓ వి. శిరీష బీర్పూర్ మండలం పెస్టిసైడ్ డీలర్స్ పాల్గొన్నారు.

# శారీరక రోగం కన్నా మానసిక రోగమే ప్రమాదకరం

### - జిల్లా న్యాయాధికార సంస్థ చైర్మన్ ఎన్.ప్రేమలత

**సూర్య, సిరిసిల్ల టౌన్**




శారీరక రోగం కన్నా మానసిక రోగమే ప్రమాదకరమని ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయాధికార సంస్థ చైర్మన్ ఎన్.ప్రేమలత అన్నారు. శనివారం రోజున సిరిసిల్ల జిల్లా కోర్టు ఆవరణలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు సిబ్బందికి మానసిక ఒత్తిడి పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రేమలతో మాట్లాడుతూ ఈ తరం మనుషులకంటే పూర్వీకులే ఆరోగ్యంగా ఉండేవారని వారు ఎలాంటి ఒత్తిడికి లోనయ్యే వారు కాదని అన్నారు.మానసికంగా ఆరోగ్యంగా ఉంటే ఎంతటి సమస్యనైనా ఎదుర్కోవచ్చని తెలిపారు. దయనందిన జీవితంలో ఒత్తిడికి లోను కాకుండా ఉండేందుకు ప్రతినిత్యం వ్యాయామం చేయాలన్నారు. సామాన్యుల కంటే ప్రభుత్వ ఉద్యోగులే ఎక్కువ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని వారంతా ప్రతినిత్యం యోగా వ్యాయామం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధిక జస్వాల్,జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ కుమార్,లోక్ అదాలత్ సభ్యులు చింతోజి భాస్కర్, న్యాయవాది బిట్లు విష్ణు,మానసిక వైద్యులు డాక్టర్ ప్రవీణ్,వంశీధర్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య, గంభీరావుపేట**



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ-తిరుపతి పిఎసిఎస్ వైస్ చైర్మన్ రామాంజనేయ గౌడ్ లు అన్నారు.గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారంప్రారంభించారు. వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ హను మంత రెడ్డి, పిఎసిఎస్ కార్యదర్శి రాజిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులను క్రమం తప్పకుండ పాఠశాలకు పంపాలి

### - ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్

**సూర్య, గంభీరావుపేట**



విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు ఇంటి వద్ద ఎలాంటి పనులు చెప్పకుండా వారు చదువుపై దృష్టి పెట్టేలా చూడాలన్నారు. ఇంటి వద్ద తల్లిదండ్రులు ప్రశాంతమైన వాతావరణంతో పాటు ఆరోగ్యకరమైన పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. విద్యార్థులు చదువుకునేటప్పుడు విరామం తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. పాఠశాలల్లో నిర్వహించే పేరెంట్స్,టీచర్స్ మీటింగ్లు విద్యార్థుల విద్యా ప్రగతికి వారధిగా మారాలన్నారు. అనంతరం విద్యార్థుల స్థాయి ప్రగతిపై చర్చించారు. పాఠశాల నిర్వహణపై సూచనలు, సలహాలు ఇచ్చారు. సమావేశంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య కోనరావుపేట**



రైతులు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం కోనరావుపేట మండలం రామన్నపేట ధర్మారం గ్రామాల్లో పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దళారీ వ్యవస్థను రూపుమాపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకు అప్పజెప్పడం జరిగిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు తీవ్ర అవస్థలు పడ్డారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరైన వసతులు కల్పించేలా అధికారులు చొరవ చూపాలన్నారు. రైతుల మేలు కోసం రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. రైతు భరోసాను త్వరలోనే ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన చేశారన్నారు. సాంకేతిక సమస్యలతో కొంతమంది రైతుల రుణాలు మాఫీ కాలేదని, ఆ సమస్యలను పరిష్కరించేలా వ్యవసాయ శాఖ,బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, త్వరలోనే వారికి కూడా రుణ మాఫీ అవుతాయన్నారు. మంగళపల్లి గ్రామస్తుల చిరకాల కోరిక సుద్దాల క్రాస్ రోడ్ నుండి మంగళపల్లి గ్రామానికి బీటి రోడ్డు నిర్మాణానికి కోటి 30 లక్షలు, మల్కాపేటలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి రామాలయానికి సిసి రోడ్ నిర్మాణానికి రూ. 90 లక్షలు నిధులు మంజూరు చేశామని అన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అయినా ప్రజా ప్రభుత్వం సంక్షేమాన్ని ఎక్కడ కూడా ఆపకుండా ముందుకు పోతుందని తెలిపారు. గతంలో పనిచేసి ఎంబి రికార్డు చేసిన సుమారు 40వేల కోట్ల బిల్లును గత ప్రభుత్వం విడుదల చేయకుండా జాప్యం చేసిందన్నారు. కొంతమంది వాటిపై మాట్లాడడం చూస్తే విడ్డూరంగా ఉందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని, రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. అనంతరం ధర్మారం ఎస్సీ హాస్టల్ లో నూతనంగా నిర్మించిన వాలీబాల్ కోర్టును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్లు సంకినేని రామ్మోహన్ రావు, బండ నరసయ్య, వైస్ చైర్మన్ మహేష్ యాదవ్,ప్యాక్స్ డైరెక్టర్లు పోట్లపల్లి సత్యనారాయణ రావు,జవ్వాజి దేవయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, జిల్లా నాయకులు చేపురి గంగాధర్,కచ్చకాయల ఎల్లయ్య, రుక్మిణి,వెంకన్న, శ్రీనివాస్,గంగుల ఎల్లయ్య,బాపురెడ్డి, ఎదురుగట్ల రమేష్,అసరిఅంజయ్య, డీటీడీసీ రవీందర్, అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న చలో సిరిసిల్ల ఆత్మగౌరవ సభను విజయవంతం చేద్దాం

### - కత్తెర దేవదాస్

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఎస్సీ వర్గీకరణ ఆశిస్తూ మాదిగ మాదిగ ఉపకులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సిరిసిల్లలో తలపెట్టిన ఆత్మగౌరవ సభ ను విజయవంతం చేయాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. శనివారం రోజున అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ మాదిగ ఉపకులాల ఐక్యవేదిక కన్వీనర్ కత్తెర దేవదాస్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని ఉద్యమం చేశాడని దాని ఫలితంగా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేయాలని ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో సిరిసిల్ల ప్రాంత మాదిగ మాదిగ ఉపకులాలు సంబరాలు జరుపుకునే సమయం ఆసన్నమైనదని అన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 23 సిరిసిల్లలో ఆత్మగౌరవ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా నుండి భారీ ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్,పెద్ద బజార్ మీదుగా గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ వద్ద జరిగే సభకు చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ, ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ కరపత్ర ఆవిష్కరణలో మాదిగ మాదిగ ఉప కులాల ఐక్యవేదిక నాయకులు బొట్టు రాములు, ఆవునూరు ప్రభాకర్,తాళ్లపల్లి ప్రభాకర్,రాములు గడ్డం కిరణ్,కానాపురం లక్ష్మణ్,లింగంపల్లి సత్యనారాయణ, గుండా థామస్ పాల్గొన్నారు.

## పకడ్బందీగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

### - అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

**సూర్య సుల్తానాబాద్**



ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్లో ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. శనివారం సుల్తానాబాద్ సర్కిల్ లో ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో గల 8 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో మొత్తం 57 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆయా సెంటర్లలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సంబధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చాలని పాదయాత్ర

**సూర్య జగిత్యాల**



తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుండి ఆర్ట్స్ కళాశాల వరకు పాదయాత్ర చేస్తున్నట్లు తెలంగాణ ఉద్యమ కారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసర్ల శ్రీశైలం అన్నారు. శనివారం సారంగాపూర్ మండలంలో పాదయాత్ర కొనసాగగా తెలంగాణ ఉద్యమ కారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల గంగాధర్ స్వగతం పలికి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ఈ నెల 29 హైదరాబాద్ నగరం లో నిర్వహించే తెలంగాణ ఉద్యమ కారుల సభకు అధిక సంఖ్యలో ఉద్యమకారులు పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారుల కు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల గంగాధర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పాలోజీ సత్యం, పార్లమెంటు కన్వీనర్ నక్క గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగెల రవీందర్ రెడ్డి, చిన్నారెడ్డి , పాదయాత్ర లో పెందురు మారుతీ, పాలకొండ దత్తు, మామిడి లక్ష్మన్, ఆత్రం వినోద్, కళాకారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన దేవి నాగేందర్ దివ్యాంగుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగ,విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, శనివారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం దేవి నాగేందర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సింహాచలం జగన్, కృష్ణారెడ్డి, మైలారపు సతీష్, గాదం భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలో పోలీస్ టీం వర్సెస్ ప్రెస్ టీంల మధ్య శనివారం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. ఈ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించారు. అనంతరం విజేతలకు ఎస్పీ అశోక్ కుమార్ బహుమతులు అందించారు. క్రికెట్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బెస్ట్ బ్యాట్స్ మెన్ గా ప్రెస్ టీం నుండి మహేష్ ,బెస్ట్ బౌలర్ గా పోలీస్ టీం నుండి ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరీఫ్ అలీ ఖాన్ కు లభించింది. ఈ సందర్భంగా ఎస్పీ,మాట్లాడుతూ,క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి సత్సంబంధాలు ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని, ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపు తో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో, డీఎస్పీలు రఘు చందర్, ఉమ మహేశ్వర్,రంగారెడ్డి, సిఐ లు వేణుగోపాల్,కృష్ణ రెడ్డి, ఆరీఫ్ అలీ ఖాన్, ఆర్ఐ వేణు, ఎస్ఐ లు, జగిత్యాలప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు,చీటి శ్రీనివాసరావు, మల్లారెడ్డి, టి యు డబ్ల్యూజె రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాలచారి, దాడుల నిరోధక రాష్ట్ర కమిటీ సభ్యులు ముజాహిద్ ఆదిల్ లతోపాటు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో సోయాబీన్ కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు మార్కెట్ ఆధ్వర్యంలో శనివారం సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ అధ్యక్షులు బోరిగం రాజు ప్రారంభించారు. మార్క్ఫెడ్ డి ఎం ఎండి అవితో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ యొక్క పంటను తేమశాతం 12 లోపల ఉండి శుభ్రపరచి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సోయాబీన్ పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి ఎమ్మెస్పీ ధరను పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఎలా వెంకటరెడ్డి సింగల్ విండో చైర్మన్ గోపి ఏమో రాజ్ కుమార్ మార్కెట్ కార్యదర్శి మంత్రి సతీష్ ఏఈఓ వినోద్ మార్కెట్ కమిటీ సభ్యులు చిట్యాల భూమారెడ్డి శ్రీనివాస్ గుమ్ముల రమేష్ గూడ మంజూరు నవ్య రాజు నాయకులు సుగుణాకర్ రావుపవన్ లింగారెడ్డి తట్టు శ్రీనివాస్ దశరథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### -సాంస్కృతిక సారధుల కళా ప్రదర్శన

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం ఆధ్వర్యంలో శనివారం ఆరు గ్యారెంటీ లపైకళా ప్రదర్శన ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ లను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య పూడూరు సంజీవ్ అంతర్పుల ఝాన్సీ లావణ్య కిన్నర శ్రీలత అనుముల శిరీష , గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో దివంగత కొంతం శ్రీనివాస్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ కు శనివారంముఖ్య అతిథిగా హాజరయ్యారు. శనివారం పోటీపడ్డ ఇరు జట్ల మధ్య టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కొంతం శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఆయన ఆశయ సాధనలో యువకులు ముందుండి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఆయన ఆత్మకు నిజమైన శాంతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు క్రీడాకారులు పాల్గొన్నారు

## హైదరాబాద్ -మల్లాపూర్ బస్సును వెంటనే ప్రారంభించాలి

### - మంత్రులను కోరిన జువ్వాడి

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండల కేంద్రం నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు ఆర్టీసీ బస్సును వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లోని నివాసంలో మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రి శ్రీధర్ బాబును కూడా హైదరాబాదులోని నివాసంలో కలిశారు.

# వయోధికులకు టాస్కా ఆసరా

## - సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**సూర్య-కోరుట్ల**

సీనియర్ సిటీజన్స్(వయో వృద్ధుల) కోసం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని,వయోధికుల సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.శనివారం కోరుట్ల లోని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ కార్యాలయంలో వయోధికుల రక్షణ,పోషణ సంక్షేమ చట్టంపై హరి ఆశోక్ కుమార్ వయోధికులకు,వివిధ సంఘాల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. సీనియర్ సిటీజేన్స్ పిలుపు పత్రికలను హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు.వయో వృద్ధులు తమను నిరాదరిస్తున్న కొడుకులపై కోరుట్ల డివిజన్ టాస్కా సంఘానికి ఫిర్యాదు చేసిన కేసుల్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ



సందర్భంగా హరి ఆశోక్ కుమార్ ముఖ్య అతిథిగా,ప్రధాన వక్తగా హాజరయ్యారు. నిరాదరణకు గురైన వయోధికులైన తల్లిదండ్రులు సంబంధించిన రెవెన్యూ డివిజన్ అధికారికి ఫిర్యాదు చేస్తే వారి సమస్య పరిష్కారం అవుతుందన్నారు.ఆర్డీవో తీర్పును పాటించక పోతే 3 నుంచి 6 నెలల జైలు శిక్ష విధించే వీలుందన్నారు.జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో ఆర్డీవోలు జగిత్యాల ఆర్డీవో పి.మధుసూదన్, కోరుట్ల,మెట్‌పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్‌లు వృద్ధుల కేసుల పరిష్కారంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలిచారని పేర్కొన్నారు. తమ తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ రాష్ట్రంలో ప్రభుత్వం గుర్తింపు పొందిన అసోసియేషన్ అంటూ వయో వృద్ధులైన తల్లిదండ్రులకు అండగా ఉంటుంద న్నారు.వయోవృద్ధుల చట్టం 2019లో చేసిన సవరణలను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఆమోదించాలని, అందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. ఈ అవగాహన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు,కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత్ రెడ్డి,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,కోశాధికారి ఎన్.లక్ష్మీ నారాయణలు, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దిన్,సంయుక్త కార్యదర్శులు రాజయ్య, సాబితలి,శ్రీరాములు, చిలుక గంగారాం,కతలాపూర్ అధ్యక్షుడు అల్లూరి బాపురెడ్డి,మేడిపల్లి అధ్యక్షుడు ఒద్దినేని గోవర్ధన్ రావు,కార్యదర్శి ఎండి.బురాణోద్దీన్,వివిధ మండలాల,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రెండవ రోజుకు చేరుకున్న తాజా మాజీ సర్పంచుల రిలే నిరాహార దీక్ష

**సూర్య సిరిసిల్ల టౌన్**




అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి పరిచిన తాజా మాజీ సర్పంచ్‌లకు రావలసిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి. అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి పరిచిన తాజా మాజీ సర్పంచులు తమకు రావలసిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలని సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి.దీక్షలలో కోనరావు పేట,ముస్తాబాద్ మండలాలకు చెందిన సర్పంచులు కూర్చున్నారు.ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ నాయకులు మాట్లాడుతూ సర్పం చులకు రావలసిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి మాకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు మా పోరాటం ఆగదన్నారు.సర్పంచ్ల పై ప్రభుత్వాలకు చిన్న చూపు చూడడం సరికాదన్నారు.1,50,000 కోట్లతో మూసీ నదిని సుందరీ కరణ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచ్లకు రావలసిన 2000 కోట్లు ఇవ్వడానికి ఎందుకు ముందుకు రావడంలేదని ప్రశ్నించారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి సర్పంచ్లను అన్ని విధాల ఆదుకుంటామని వాళ్లే గొప్పోళ్ళని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు మాతో మాట్లాడడం లేదని ప్రశ్నించారు.అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేశామని అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచుల బిల్లులు వెంటనే విడుదల చేయాలని వారి డిమాండ్ చేశారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి వినతి పత్రం

**సూర్య మంథని**



మంథని పట్టణ శివారులోని గౌడ్స్ మరియు పద్మశాలి ఫ్లాట్స్‌లలో అక్రమ నిర్మాణాలపై మరియు భూకబ్జాదారులపై చర్య తీసుకోవాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అడిష నల్ కలెక్టర్ అరుణశ్రీకి, మంథని తాసిల్దార్‌కి, మరియు మంథని మున్సిపల్ కమిషనర్‌కి, ఆరెల్లి కిరణ్ గౌడ్, బెజ్జంకి దిగంబర్, బూడిద తిరుపతిలు వినతి పత్రాలు సమర్పించారు. అంతే కాకుండా ఈ యొక్క ఫ్లాట్స్ లలో అక్రమ మార్గంలో ఫ్లాట్లు పొందిన వారిని గుర్తించి వాటిని రద్దు చేసి అర్హులైన, నిజమైన నిరు పేదలకు కేటాయించాలని అధికారులను కోరడం జరిగింది. దీనిపై అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ స్పందిస్తూ త్వరలోనే సమగ్ర విచారణ చేపట్టి అక్రమ మార్గంలో ఫ్లాట్లు పొందిన వ్యక్తులను గుర్తించి చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూరయ్యపల్లి గ్రామమాజీ వార్డ్ మెంబర్ ఆ రెల్లి కిరణ్ గౌడ్, విద్యార్థి జేఏసీ నాయకులు బెజ్జంకి డిగంబర్, నాయకులు బూడిద తిరుపతి పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**- చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి**
**- జడ్జి దుర్గం గణేష్**

**సూర్య-సుల్తానాబాద్**




విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని దుబ్బపల్లి నిగమ ఇంజనీరింగ్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలనే ఉద్దేశ్యంతో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మండల న్యాయ సేవాదికార సంస్థ పనిచేస్తుందని అన్నారు. నేరాలు అదుపు చేయడంలో విద్యార్థులు తమ వంతు బాధ్యత తీసుకోవాలని సూచించారు. కళాశాలలో ర్యాగింగ్ చేయడం నేరమని అన్నారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ సమాజంలో తమ కంటూ మంచి గుర్తింపు వచ్చేలా విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు అయితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం నిగమ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో జడ్జి దుర్గం గణేష్ తో పాటు న్యాయవాదులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ ఆవుల లక్ష్మీరాజం, లోక్ అదాలత్ సభ్యులు పబ్బతి లక్ష్మీకాంతరెడ్డి, న్యాయవాదులు మేకల తిరుపతి రెడ్డి, వోడ్నాల రవీందర్, నిగమ కళాశాల చైర్మన్ గోపాల్ రెడ్డి లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీఎం సహాయనిది

**సూర్య కోనరావుపేట**



నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్ అన్నారు. కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి, మల్కపేటలో సీఎం సహాయనిధి నుండి మంజూరైనా చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పంపిణీ చేశారు. నిమ్మపల్లి గ్రామానికి చెందిన మ్యాదరి శివసాగర్ 16,500 రూపాయలు, దాసరి బాలవ్వ 36వేలు, అనుముల మమత 23వేలు, అనుముల శ్రీనివాస్ 47500రూపాయలు, పెంతల మమత 13 వేలు మంజూరైనవి. చెక్కులు మంజూరు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అది శ్రీనివాస్‌కు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమ ంలో కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు బొర్ర రవీందర్,గ్రామ ఉపాధ్యక్షులు కార్ల రాజేష్, దర్ర రవి, అజీమ్ పాషా, మనుక సత్యం, బండ సత్తయ్య, నాగండ్ల భూమేష్, ఎదురుగట్ల అంజయ్య గౌడ్, కుంట వెంకన్న,పాకాల వినయ్ గౌడ్, జంగిటి శ్రీను,బోయిని రమేష్, గౌరు బక్కన్న అనుముల అంజయ్య, మనోజ్, తిరుపతి, జాన్, మహేందర్, ప్రభాకర్, రాములు, లింబయ్య లవన్, తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో రైతు నాయకుడు ప్లెట్లెట్స్ దానం

**సూర్య,రాయికల్**



జగిత్యాల జిల్లా కేంద్రంలో పెంబట్ల గ్రామానికి చెందిన గొల్లపల్లి మమత అనే మహిళకు శ్రద్ధ హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం ఎబి పాజిటివ్ ప్లేట్ లెట్స్ అవసరం అని డాక్టర్స్ సూచిం చగా, ఇట్టి విషయాన్ని బంధువుల ద్వారా తెలుసుకున్న రక్త దాత భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు మెక్కొండ రామ్ రెడ్డి వెంటనే స్పందించి భారతి బ్లడ్ బ్యాంకుకు వెళ్లి, ప్లేట్ లెట్స్ దానం చేసి ప్రాణ దాతగా నిలిచారు. ఈ సందర్భంగా రక్తదాతను ఆకుల లక్ష్మి నారాయణ,బండారి వెంకటేష్, నర్సారెడ్డిలు అభినందించారు.

## పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న 1098 కు ఫోన్ చేయాలి

**- చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై అవగాహన సదస్సు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న 1098 కు ఫోన్ చేయాలని పెద్దపల్లి చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రేనుకుంట్ల సతీష్ అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్-1098పై అవగాహన సదస్సు గురువారం రామగిరి మండలం సుందిళ్ల గ్రామం లోని జడ్పీహెచ్‌ఎస్ & ఎంపీపీఎస్ స్కూల్‌లో నిర్వహించారు. పిల్లలకు బాల్య వివాహాలు వ్యవస్థ రద్దు అయ్యిందని, అలా చేస్తే చట్టరీత్యా చర్యలు ఉంటయ్యాన్నారు. పిల్లలను పనిలో పెట్టుకొని పనులు చేయించితే బాల కార్మికుల చట్టం ప్రకారం శిక్ష పడుతుందని అన్నారు. బడి బయట పిల్లలు, తప్పిపోయిన పిల్లలు, పోక్స్ చట్టం, అనాధ పిల్లల గురించి అవగా హన కల్పించారు. పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న ఈ 1098కి ఫోన్ చేయాలనీ పిల్లలకు చెప్పడం జరిగింది.పిల్లలు మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని కోరారు. పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న 24 గంటలు పని చేయడం జరుగుతుందని, ఈ చైల్డ్ హెల్ప్ లైన్-1098కి కాల్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో స్కూల్ హెచ్‌ఎం వసుందర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మైనార్టీ కళాశాలలో ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమక్షంలో నిర్వహణ**

**సూర్య వేములవాడ**



వేములవాడ మైనార్టీ సంక్షేమ కళాశాలలో పలు పోస్టుల భర్తీకి శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. వేములవాడ మైనార్టీ సంక్షేమ కళాశాలలో టీజీటీ ఇంగ్లీష్, జీఎఫ్‌సీ (జనరల్ ఫౌండేషన్ కోర్సు) పోస్టులు ఖాళీ ఉండగా, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేసేందుకు ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించారు. మెరిట్ ఆధారంగా టీజీటీ ఇంగ్లీష్ ఒక పోస్టుకు గాను ఆరుగురిని, జీఎఫ్‌సీ పోస్టుకుగాను నలుగురిని ఇంటర్వ్యూలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించగా, తొమ్మిది మంది హాజరయ్యారు.ఇక్కడ మైనార్టీ సంక్షేమ విద్యాసంస్థల ఇంచార్జ్ రాధాబాయి ఓ ఎస్ డి సర్వర్ మియా, వేములవాడ మైనార్టీ సంక్షేమ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, ఆర్ ఎల్ సి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లైన్ల రోడ్ల విస్తరణకు 77కోట్లు మంజూరు

**- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి**

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి:కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు 4లైన్ల రోడ్ల విస్తరణకు రూ.77.20కోట్లు మంజూరు చేయించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు రాజీవ్ రహదారి 4లైన్ల విస్తరణ కోసం రూ. 77.20 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయటం సంతోషంగా ఉందన్నారు.దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వెళ్ళే ప్రయాణికుల సమస్యలు తీర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు, రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తిరుపతి రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.కరీంనగర్ నుండి హుస్నా బాద్ వైపు 4లైన్ల రోడ్డు కు నిధులు మంజూరు కావటంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని కంది తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళు ందని తిరుపతిరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతారని తిరుపతిరెడ్డి తెలిపారు.

# రైతును టోకరా చేసినా విజయ డైరీ

## -రైతు భూమిని బ్యాంక్ లో తనఖా పెట్టి రుణం తీసుకున్న నిర్వాహకులు,
## -సెంటర్ ఎత్తివేత,భూమి జప్తుకు బ్యాంక్ నోటీసులు
## - లోన్ రికవరీ చేసి తమకు న్యాయం చేయాలని రైతు కుటుంబం వేడుకోలు

**సూర్య కోనరావుపేట**

ఓ పాడి రైతు భూమి పాసుబుక్కులు బ్యాంకులో తనఖా పెట్టి పదిమంది రైతులకు లోన్ ఇప్పించిన విజయ డైరీ నిర్వాహకులు లోన్ కట్టకపోవడంతో భూమి జప్తుకు బ్యాంకు అధికారులు నోటీసులు పంపించారు.బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం... కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో 2020లో విజయ డైరీ సెంటర్ ను ఏర్పాటు చేశారు. కొంతమంది పాడి రైతులు సభ్యులుగా చేరి పాలు పోశారు. ఈ క్రమంలో అప్పటి విజయ డైరీ నిర్వాహకులు రైతులకు లోన్లు ఇప్పించేందుకు గ్రామానికి చెందిన జగిడి వెంకటరెడ్డి భూమి పాసు బుక్కును కేడీసీసీ బ్యాంకులో మార్టిగేజ్ చేసి పది మంది రైతులకు



రూ.4 లక్షలు లోన్ ఇప్పించారు.దీంతో కొన్ని రోజులు విజయ డైరీ సెంటర్ నిర్వాహకులు పాల డబ్బులతో బ్యాంకులో లోన్ కట్టగా ఇంకా లక్షా 76 వేలు బాకీ ఉంది.రెండున్నరేళ్ల క్రితమే గ్రామంలో నిర్వాహకులు సెంటర్ ను ఎత్తేశారు. వెంకట్ రెడ్డి అప్పటినుండి నిర్వాహకులు చుట్టూ లోన్ తీసుకున్న పది మంది రైతుల చుట్టూ తిరుగుతున్న స్పందించకపోవడంతో పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. శనివారం బ్యాంక్ అధికారులు ఇంటికి వచ్చి వచ్చేనెల 6వ తెదీలోపు లోన్ డబ్బులు కట్టుకుంటే భూమిని వేలం వేస్తామని బెదిరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు,పోలీసులు స్పందించి లోన్ తీసుకున్న రైతుల వద్ద లోన్ డబ్బులు కట్టించి తనకు న్యాయం చేయాలని బాధిత రైతు కుటుంబం వేడుకుంటుంది.

## ఇల్లంతకుంటలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య, ఇల్లంతకుంట**



హైదరాబాదులోని అశోక్ నగర్ లో గ్రూప్ 1 విద్యార్థుల పై పోలీసులు లాఠీ ఛార్జ్ చేసిన తీరుపై నిరసనగా, విద్యార్థుల మద్దతుగా మండల కేంద్రమైన ఇల్లంతకుంటలో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షులు వజ్జపల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దాహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని అశోక్ నగర్ లో గ్రూప్ వన్ విద్యార్థులు అంతా కలిసి జీవో నెంబర్ 29 రద్దు చేయాలంటూ పాత పద్ధతిలో ఉన్న విధంగానే జీవో నెంబర్ 55ను కొనసాగించాలని,రాహుల్ గాంధీ యొక్క మాస్క్ ధరించి నిరసన చేయగా,సిఎం రేవంత్ రెడ్డి పోలీసు బలగం ఉపయోగించి అమాయకమైన విద్యార్థులపై లాఠీలు జులిపిస్తూ అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్కు తరలించారని, ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి జీవో నెంబర్ 55 కొనసాగించాలని లేనియెడల ఇట్టి నిరసనను ఉధృతతో కొనసాగిస్తామని గత పాలకుల కన్నా నీచంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్ , ఓబిసి మోర్చా రాజన్న సిరిసిల్ల ఉపాధ్యక్షుడు గజ్జల్ల శ్రీనివాస్ , దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్, బి జే వై ఎం ప్రధాన కార్యదర్శి పల్లె సాయి ప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు మేకల మల్లేశం, ముత్తక్క, సుధీర్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఆలయాలపై దాడికి నిరసనగా హిందూ సంఘాల భారీ ర్యాలీ

**- తాహసిల్దార్, ఎస్సైకి ఫిర్యాదు**

**సూర్య, రాయికల్**



హైదరాబాద్ పరిధిలోని సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి లో ఆగంతకులు చొరబడి అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ రాయికల్ పట్టణంలో హిందూ సంఘాల సభ్యులు శాంతియుతంగా భారీ ర్యాలీ నిర్వహించారు.రాయికల్ పట్టణంలోని స్థానిక గాంధీ బొమ్మ నుండి అంగడి బజార్ మీదుగా ర్యాలీగా వెళ్లి తాహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాహసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం కి వినతి పత్రం సమర్పించారు.అనంతరం పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా బయలుదేరి పోలీస్ స్టేషన్ లో ఎస్సై సుధీర్ రావు కి ఫిర్యాదు చేసారు.ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఎవ్వరు వ్యవహరించిన ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని,చట్టపరంగా ముందుకొచ్చి కొట్లాది హిందువులకు ప్రతిక అయిన ఆలయాలను రక్షించే దిశగా వ్యవహరించాలని అన్నారు.హైదరాబాద్ పరిధిలోని ముత్యాలమ్మ దేవాలయలంలో అమ్మవారి విగ్రహం పై దాడి చేసిన దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలని,అల్లరి మూకలపై ప్రభుత్వాలు ఉక్కు పాదం మోపాలని వారు డిమాండ్ చేశారు.ఇలాంటివి జరగకుండా ఉండాలంటే హిందువులంత ఏకమై,ఐక్యతతో జీవించడమే అని పిలుపునిచ్చారు.హిందువులు అనైక్యత వలనే ఇలాంటి మనోభావాలకు ఆటంకం వాటిల్లుతుందని,అందరూ కలిసి ఒకే తాటిపై ఉంటే వ్యతిరేక శక్తులు పారి పోతాయని,ఆ దిశగా ప్రతి హిందువు కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక వాదులు, పురోహితులు,అమ్మవారి భక్తులు,హిందువు యువతరం పాల్గొన్నారు.

## హిందు దేవాలయాలపై దాడులు చేస్తున్న వారిని శిక్షించాలి

**- ఆర్డీవోకు వినతి**

**సూర్య మెట్‌పల్లి**



హిందూ దేవాలయాలను ధ్వంసం చేస్తున్న ఇస్లామిక్ మతోన్మాద ఉగ్రవాదులను వెంటనే శిక్షించా లని. తెలంగాణలో ఇస్లామిక్ మతోన్మాద శిక్షణ కేంద్రాలను మూసివేయాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కొందరు మతోన్మాదులు హిందూ దేవాలయాలపై దాడులు చేస్తూ హిందూ దేవతా, దేవి విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని తెలంగాణ రాష్ట్రంలో మతకలహాలు సృష్టించాలని కొన్ని ఉగ్రవాద సంస్థలు చూస్తున్నాయని ప్రభుత్వం స్పందించి అటువంటి ఉగ్రవాద సంస్థలను గుర్తించి చర్యలు తీసుకోవాలని. హిందూ దేవాలయాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ పోహార్ తుకారాం, మెట్‌పల్లి ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్,టౌన్ సెక్రెటరీ వేములవాడ రాజశేఖర్, మర్రిగడ్డ శ్రీనివాస్,ముక్క నరేష్, గుండు మోహన్, అరిగెల సత్యనారాయణ, రాంగోపాల్, గుండు ప్రభాకర్, గట్టిడి విజయ్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇలాంటి ఎమ్మెల్యే ఉండడం మా నియోజకవర్గ ప్రజల అదృష్టం

**-న్ఎస్‌యుఐ నియోజక వర్గ కన్వీనర్ సంతోష్ పటేల్**

**సూర్య - కథలాపూర్**



ప్రజల కోసం అనునిత్యం పని చేసే ఎమ్మెల్యే దొరకడంవేములవాడ నియోజక వర్గ ప్రజల అదృష్టమని ఎన్ ఎస్ యు ఐ వేములవాడ నియోజక వర్గ కన్వీనర్ ఆకుల సంతోష్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ వద్ద విద్యార్థులతో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్ర పోటోలకు పాలాభిషేకం చేసిన అనంతరం మాట్లాడారు. కోరుట్ల – వేములవాడ రహదారి నుండి మోడల్ స్కూల్ వరకు రూ: కోటి ముప్పయి లక్షల నిధులను రోడ్డు నిర్మాణం కోసం మంజూరు చేశారని పేర్కొన్నారు. వర్షా కాలంలో విద్యార్థులు స్కూల్ కు వెళ్ళడానికి నానా తిప్పలు పడుతున్నారని గత బిఆర్ఎస్ ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్ళిన పట్టించుకోలేదని మండిపడ్డారు. ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలు చేశామని , అప్పటి ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు కు పలు మార్లు విద్యార్థుల అవస్థల గురించి విన్నవించినా పట్టించుకోలేదని దుయ్యబట్టారు. వర్షా కాలంలో మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా పాఠశాలకు వెళ్ళే విద్యార్థుల ఇక్కట్ల గురించి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకవెళ్ళడంతో సానుకూలంగా స్పందించి వెంటనే రోడ్డు పనుల నిర్మాణంకు నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. నిధుల మంజూరు చేయడంతో విద్యారులు ప్రజా పాలన అందిస్తున్న నాయకులకు పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ నాయకులు తోట శరత్, ఆకుల శ్రీకాంత్, దొప్పాల సతీష్, విద్యార్థులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా కోల రాజు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కోల రాజు ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాయికల్ మండల అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ పత్రిక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కోలరాజు చేసిన సేవలను గుర్తించి, ఆయనను మండల అధ్యక్షుడిగా నియమించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా నియమించబడిన కోల రాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేస్తానని,తనను మండల అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్,నియామకంకు కృషి చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగేల రవీందర్,జగిత్యాల జిల్లా నాయకులు పడాల శ్రీను,చింతల గంగాధర్,నాచుపల్లి గంగారెడ్డి,రాయికల్ మండల,గ్రామాల తెలంగాణ ఉద్యమకారులకు రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల పక్షాన ఉండేదే కాంగ్రెస్ ప్రభుత్వం

**- కరీంనగర్ పార్లమెంట్ కోకన్వీనర్ చక్రధర్ రెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని మూసీ నదిపై రాద్ధాంతం చేస్తూ రేవంత్ రెడ్డిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి ఆరోపించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కేటీ రామారావు సోషల్ మీడియాని అడ్డుపెట్టుకొని మూసీ నదిపై తప్పుడు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీని బధనం చేసే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు.ప్రజల నుండి వచ్చిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని అలాంటి వ్యక్తి ప్రతినిత్యం 18 గంటలు ప్రజల కోసం పని చేస్తున్నాడని అన్నారు.ఆరు పథకాలను దిగ్విజయవంతంగా అమలు చేస్తున్నామని అందులో ఇప్పటికే నాలుగు పథకాలు పూర్తయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజల ప్రభుత్వమని ప్రజల కోసమే ఉంటుందని తెలిపారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారని అన్నారు. వేలాదిగా ఉద్యోగ ప్రకటనలు చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కిందని అలాంటి నాయకున్ని పట్టుకొని ఇష్టం వచ్చినట్లు కేటీఆర్ మాట్లాడడం సరికాదన్నారు.ఇప్పటికైనా కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని ఉండాలని హితవు పలికారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుగుతుందని వాళ్ళ బండారమంత బయటపడి జైలు పాలు అవడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు గోనె ఎల్లప్ప,మాజీ జెడ్పిటిసి యాదగిరి గౌడ్,మాజీ జెడ్పిటిసి గుండం నరసయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు,కిషన్ రావు, శ్రీనివాస్ రెడ్డి,మ్యానప్రసాద్,సత్తి శ్రీనివాస్ రెడ్డి,ఎడ్ల తిరుపతి,సద్ది మధు,శ్రీకాంత్, విష్ణు,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ బహుకరణ

**సూర్య, హుజురాబాద్**



తాము చదువుకున్న హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లిలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ ను పూర్వ విద్యార్థులు బహూకరించారు. పాఠశాలలో 1990 – 91లో ఏడవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పదివేల రూపాయల విలువ గల మంచినీరును శుద్ధి చేసే యంత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రావుల వేణు, సంపంగి రాజేందర్ (మైఖేల్), మచ్చికట్ల కోటిలింగం, ముక్క నరసింగం, జూపాక నరసింగం, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బండ రాజిరెడ్డి, తోకల శివారెడ్డి, శ్రీనివాస్, ఆదర్శన్ రెడ్డి, ఆంజనేయులు, రాజయ్య, నాగరాజు, పృథ్వీరాజ్, సింగ్ సరోజ, రేణుక పాల్గొన్నారు. తాము చదువుకున్న బడిని మర్చిపోకుండా అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.